## కేంద్ర మంత్రిని సన్మానించిన గోదావరి అంజిరెడ్డి

**రామచంద్రాపురం, జూన్ 13, ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్‌రెడ్డిని జిల్లా భారతీయ జన తా పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఘనంగా సన్మానిం చి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఢిల్లీలోని కేంద్ర కార్యాలయంలో మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కిషన్‌రెడ్డిని గోదావరి అంజిరెడ్డి మర్యాద పూర్వకంగా కలుసు కుని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ ప్రభారి లక్ష్మీనారాయణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సి అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని సన్మానిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిని కలిసిన రవీందర్

**అమీన్‌పూర్, జూన్13 ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అద్దెలి రవీందర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీకి చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అద్దెలి రవీందర్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని కేంద్ర హోంశాఖ కార్యాలయంలో తన అనుచరులతో కలిసి మంత్రి బండి సంజయ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవన్న యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి బండి సంజయ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అద్దెలి రవీందర్



మిషన్ భగీరథ సర్వేను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## మిషన్ భగీరథ సర్వేను పరిశీలించిన కలెక్టర్

**పెద్దశంకరంపేట, జూన్13 ప్రభాతవార్త:** పెద్దశంకరంపేటలో మిషన్ భగీరథ సర్వే వివరాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం పరిశీలించారు. ఇంటింటికీ మిషన్ భగీరథ నీటి కుళాయిల సర్వేను ట్యాబ్ ద్వారా చేయడానికి పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయా, లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గ్రేసి బాయి, ఎంపీడీవో రఫిక్ ఉన్నీసా, ఈవో వెంకట రాములు తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్మికులకు 26 వేల వేతనం చెల్లించాలి

### మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి : మల్లేశం



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం

**వెల్దుర్తి, జూన్13 ప్రభాతవార్త:** గ్రామ పంచాయితీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానం రద్దుతో పాటు తదితర డిమాండ్‌ల సాధన కోసం దశల వారి పోరాటానికి సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎ. మల్లేశం అన్నారు. గురువారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో జరిగిన గ్రామ పంచాయితీ కార్మికుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పంచాయితీ కార్మికుల చేత అనేక రకాల పనులు చేయిస్తున్నారని, స్వయాన రాష్ట్ర ప్రభుత్వమే వెట్టి చాకిరి చేయిస్తుందన్నారు. జిల్లాలోని అనేక మండలాల్లో 3 నుండి 6 నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సంవత్సరాల తరబడి పనిచేస్తున్నప్పటికీ ఈఎస్ఐ, పీఎఫ్, పర్మినెంట్ లాంటి సౌకర్యాలు లేవని అన్నారు. పాలకులు మారిన కార్మికుల బ్రతుకుల్లో మార్పు రావడం లేదని విమర్శించారు. సమస్యల పరిష్కారానికై రాష్ట్ర వ్యాప్తంగా జరిగే పోరాటాల్లో భాగంగా ఎమ్మెల్యే కార్యాలయాల ముట్ట డి, ఎంపీడీవో, ఎంపీటీసీ, పంచాయితీ కార్యదర్శులకు వినతిపత్రాలు సమర్పించడం, కలెక్టర్ కార్యాలయ ముట్టడి, ఛలో కమీషనర్ లాంటి పిలుపులో మండలంలోని పంచాయితీ కార్మికులందరూ పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీ యూ మండల నాయకులు గౌరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరేందర్, గ్రామ పంచాయితీ యూనియన్ మండల నాయకులు మైసయ్య, పెంటయ్య, రవికుమార్, యాదయ్య, ప్రభాకర్, శేఖులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మనస్థాపంతో వివాహిత ఆత్మహత్య

**బెజ్జంకి, జూన్ 13,ప్రభాతవార్త:** మనస్థాపంతో వివాహిత అత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం మండల పరిధిలోని దాచారం మదిర రాంసాగర్ గ్రామంలో చోటు చేసుకుంది. అదే గ్రామానికి చెందిన ఘణపురం తిరుపతితో 2013లో నర్మదతో వివాహం జరిపించగా పాప, బాబు జన్మించారు. బుధవారం భార్యభర్తల మధ్య గొడవ జరగగా మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని పురుగుల మందు సేవించడంతో వెంటనే భర్త తిరుపతికి సమాచారం అందించగా చికిత్స నిమిత్తం కరీంనగర్‌కు తరలించారు. అసుపత్రిలో చికిత్సపొందుతూ నర్మద మృతి చెందినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ కృష్ణారెడ్డి కేసునమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

## పరిశ్రమల సిఎస్ఆర్ 20 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణం : ఎమ్మెల్యే



సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**గుమ్మడిదల, జూన్13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుమ్మడిదల గ్రామంలో బొంతపల్లి పరిశ్రమల సీఎస్ఆర్ 20 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మండల ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి పరిశ్రమల సహకారంతో గ్రామాల్లో మిగిలిపోయినటువంటి సీసీ రోడ్లు తదితర పనులను పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఎంపీడీవో ఉమాదేవి, ఎంపీటీసీలు చిదు పద్మ కొండల్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, సద్ది విజయభాస్కర్‌రెడ్డి, చిమ్ముల దేవేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, తాజా మాజీ సర్పంచి చిమ్ముల నరసింహారెడ్డి, మాజీ వార్డు సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసదస్సును విజయవంతం చేయండి : టిపిటిఎఫ్

**సంగారెడ్డి జూన్ 13,ప్రభాతవార్త:** ఈనెల 16 జరిగే విద్యాసదస్సును విజయవంతం చేయలని కోరుతూ టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో సదస్సు కరపత్రంను గురువారం విడుదల చేశారు.గజ్వేల్ జోన్ ఆద్వర్యంలో జరిగే సదస్సులో అత్యధికంగా సభ్యులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆధ్యక్షులు వై.ఆశోక్,జిల్లా ప్రధానకార్యదర్శి అనుముల రాంచెందర్,రాష్ట్ర కౌన్సిలర్ గాజుల సుభాష్, పల్కుల్ మండల అధ్యక్షులు మన్నె జయకృష్ణ,ప్రదానకార్యాదర్శి భైండ్ల రామకృష్ణ,శ్రీకాంత్,రవికుమార్, అనందం,శశిధర్, జె.మల్లేశం, చంద్రమోహన్, మహ్మద్ ఫారుఖ్,రాములు,వీరేశం, ఎన్,గోపికృష్ణ, నాగరాణి, శ్రీదేవి, దేవేందర్, విటల్, రాజు, సుగుణ, రఘునందర్‌రెడ్డి సునంద,శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

# బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**పెద్దశంకరంపేట, జూన్13 ప్రభాతవార్త:** బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని, ఎవరు కూడా విద్యకు దూరం కావద్దని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వీరోజిపల్లి తండా, పెద్దశంకరంపేటలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డితో కలిసి పాల్గొని విద్యార్థులకు నోటు పుస్తకాలు, యూనిఫామ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఇంటింటికీ తిరిగి సర్వే చేసి బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కోసం ప్రభుత్వం అన్ని మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని సూచించారు. అనంతరం వీరు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.



విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందజేస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి

#### విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం మొదటి ప్రాధాన్యం : ఎమ్మెల్యే సంజీవరెడ్డి

విద్య, వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలను ప్రభుత్వం పాఠశాలల్లో చదివించాలన్నారు. గత ప్రభుత్వ హయంఠ దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల పాటశాలలు మూతపడ్డాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కోసం మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తుందన్నారు. నారాయణఖేడ్ ప్రాంతం నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సైతం ఉపాధ్యాయులు చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధాకిషన్, తహశీల్దార్ గ్రేసిబాయి, ఎంపీడీవో రఫిక్ ఉన్నీసా, ఎంఈవో బుచ్చానాయక్, ఎంపీపీ జంగం శ్రీనివాస్, నోడల్ అధికారి వెంకటేశం, రాజేశ్వరరావు, విఠల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధు, సురేందర్‌రెడ్డి, నారాగౌడ్, అలుగుల సత్యనారాయణ, ఆర్ఎస్. సంతోష్‌కుమార్, దాచా సంగమేశ్వర్, కుంట్ల రాములు, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు ఎగ్జామ్స్ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి



అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అశాలకు నష్టం కల్గించే ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని అశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.భాస్కర్ అన్నారు. సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట గురువారం అందోళన చేపట్టి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు. రాష్ట్రంలో అశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 33 యేండ్ల నుంచి మైదాన ప్రాంతంలో గత 19 యేండ్ల నుంచి పని చేస్తున్నారని తెలిపారు. అనాటి నుంచి నేటీ వరకు ప్రభుత్వం నిర్వహించే అనేక శిక్షణలు పొందడంతో పాటు సర్వేలు చేయడం అన్‌లైన్ చేయడం, బిపి, షుగర్,థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులన గుర్తిస్తున్నారని తెలిపారు. గర్భిణీ, బాలింతలు, చిన్న పిల్లలకు ప్రజలకు అరోగ్య సేవలందిస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి వైద్య సేవలు అందించారని వివరించారు. ఎంతో సీనియారిటి ఉన్న అశా వర్కర్లకు తిరిగి కొత్తగా ఎగ్జామ్స్ నిర్వహించి కొత్తగా అశాల జ్ఞాపకశక్తిని మళ్లీ నిరూపించుకోవాలని చెప్పడం సరికాదన్నారు. అశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు, పిఎఫ్, ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల సందర భంగా విధులు నిర్వహించిన అశాలకు డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. సమ్మె కాలంలో అశాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో సీఐటియు నాయకులు అశా వర్కర్స్ యూనియన్ నాయకులు చొప్పరి రవికుమార్, మంజుల, బి.ప్రవీణ, శ్యామల, శారద, బాలమణి, మాలతి, కవి, సుజాత, బాలమణి, వరలక్ష్మీ, నీరజ, భూలక్ష్మీ, శ్యామల, వసంత, మంజుల,కవిత, లక్ష్మీ పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో అనాథ పిల్లలకు ఉచిత విద్యనందిచాలి

### నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

**నర్సాపూర్ జూన్ 13. ప్రభాతవార్త :** ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు మానవతాధృక్పదంతో అనాథ పిల్లలకు ఉచిత విద్యనందిచాలని అదేవిదంగా విద్యార్థుల నుండి అదిక మొత్తం లో ఫీజులు వసూలుచేయ కూడదని నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ అన్నారు. గురువారం నర్సాపూర్‌లోని మున్సిపాలిటీ కార్యాలయంలో పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఈ సమావేశంలో ప్రవేటు పాంఠశాలలు ఫిట్నెస్ కలిగిన బస్సులను నడపాలని, అనుభవజ్ఞులైన డ్రైవర్‌లను నియమించాలని, పాఠశాలల ఆవరణలోతప్పనిసరిగా మొక్కలునాటాలని అంతేగాక విద్యార్థులకు మరుగుదొడ్లను పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనుటకు తగు సూచనలు జారీ చేయడం జరిగింది. ఈసందర్భంగా మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో నైపుణ్యం గల బోదకులను టీచర్లుగా ఏర్పాటుచేసుకోవాలన్నారు. కాగా ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో , గురుకులాల్లో ఉన్నత విద్యా ప్రమాణాలుకలిగి ఉండి రాష్ట్ర స్థాయిలో ఏవిదంగా నైతే ర్యాంక్‌లు సాధిస్తున్నారో వాటికి ధీటుగా ప్రైవేటు పాఠశాలల్లో అదేవిదంగా విద్యా ప్రమాణాలు పెంచుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థుల నుండి అదిక మొత్తం లో ఫీజులు వసూలుచేయ కూడదని పేర్కొంటు మానవతా ధృక్పదంతో అనాథ పిల్లలకు ఉచిత విద్యను అందించాలని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ కోరారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ కౌన్సిలర్ లు ఎరుకలి యాదగిరి, పంబళ్ళ రాంచందర్, నాయకులు ఎర్రగొల్ల రమేశ్‌యాదవ్,వంటెద్దు బాల్‌రెడ్డి, తం గిడిపల్లి ఆంజనేయులుగౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పంబళ్ల బిక్షపతి, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం, మున్సిఫల్ సిబ్బంది పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్

## నల్లమట్టి తరలిస్తున్న లారీ దగ్ధం



లారీ దగ్ధమవుతున్న దృశ్యం

**హుస్నాబాద్,జూన్13,ప్రభాతవార్త** ఎలాంటి అనుమతులు లేకుండా ఇటుక బట్టీలకు నల్లమట్టిని తరలిస్తున్న లారీ దగ్ధమైన సంఘటన హుస్నాబాద్ మండలంలోని జిల్లలగడ్డ గ్రామ శివారులో జరిగింది.వివరాల్లోకి వెళ్తే గురువారం రోజున భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ శివారులో గల చెరువులో నుండి నల్లమట్టిని హుస్నాబాద్‌లో ఉన్న ఇటుక బట్టీలకు తరలిస్తున్న లారీ(టిప్పర్) ఇంజన్ భాగం నుండి అకస్మాత్తుగా మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది.అయితే మంటలు చెలరేగగానే అప్రమత్తమైన డ్రైవర్ భయటకు దూకడంతో ప్రాణనష్టం తప్పింది.ఈ విషయంపై ఇరిగేషన్ అధికారుల వివరణ కోరగా నల్లమట్టి తరలించేందుకు ఎవరికీ తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేస్తూనే అనుమతులు లేకుండా చెరువులో మట్టి తరలించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అయితే గత కొద్ది నెలలుగా ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కొంత మంది ఓ మాఫీయాల ఏర్పడి మట్టిని అక్రమంగా తరలిస్తూ కోట్ల విలువ జేసే ప్రజా ధనం దుర్వినియోగం చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ అక్రమ మట్టి విషయంలో అక్రమార్కులు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా యధేచ్చగా అమ్ముకుంటూ కోట్లు సంపాదిస్తున్నారని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇప్పటికైనా ఈ విషయంపై రెవెన్యూ, మైనింగ్,ఇరిగేషన్ శాఖలతో పాటు పోలీస్ శాఖ సైతం చొరవ తీసుకుని అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సిన భాధ్యత ఎంతైనా ఉందని మేదావులు అనుకుంటున్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్,జూన్13,ప్రభాతవార్త** సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు.గురువారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు,వైద్య బృధంతో మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని ప్రతీ వార్డులో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించాలని,ప్రతీ శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ప్రతీ ఇంట్లో ఉండే కూలర్లతో పాటు బయట ఉంటే పాత టైర్లు లాంటి వాటిలో నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా చూసుకోవాలని నీరు నిల్వ ఉండడం వల్ల జరిగే అనర్థాలను గురించి వివరించారు.అంతే కాకుండా ఓపెన్ ప్లాట్లలో నీరు నిల్వ ఉన్నట్లయితే ఆ యజమానులకు నోటీసులు ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. ప్రతీ ఇంట్లో తడి,పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ వాహ నాలకు అందిచే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ మల్లిఖార్జున్,మెడికల్ ఆఫీసర్ నిఖిత,కౌన్సిలర్లతో పాటు పాల్గొన్నారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

**జహీరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** ఈ నెల 15వ తారీఖున ఎంపిపి అధ్యక్షులు యన్ గిరిధర్‌రెడ్డి అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు మండల అభివృద్ధి అధికారి మహేందర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 11.30 గంటలకు జరిగే సమావేశానికి ఆయా శాఖల అధికారులు, మండల సభ్యులు హాజరు కావాలని సూచించారు. అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి నివేదికలతో సభకు విధిగా హాజరు కావాలని ఎంపిడిఓ మహేందర్‌రెడ్డి సూచించారు.



గురువారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న చాడ వెంకటరెడ్డి

## సాయుధ పోరాట అమరవీరులపట్ల నిర్లక్ష్యం

### ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉంది : చాడ వెంకటరెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులను గత పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారని.. ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. సీపీఐ నాయకులు మాజీ ఎమ్మెల్యే ఎడ్ల గురువారెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల అవరణలో అయన విగ్రహానికి అయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వీరుల పేరిట హైదారాబాద్‌లో స్ఫూర్తి చిహ్నం ఏర్పాటుతో పాటు టాంక్ బండ్‌పై వారి వి గ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, స్వాతంత్ర్య సమర యోధుడు సిద్దిపేట మొదటి ఎమె మ్మెల్యే గురువారెడ్డి సేవలు, అభివృద్ధి రమవలేనివని చిరస్మరణీయంగా గుర్తుండి పోతాయని తెలిపారు. సిద్దిపేట ప్రాంతం అభివృద్ధి చెందిదంటే మొదట బీజం వేసింది ఎడ్ల గురువారెడి అని అన్నారు. సిద్దిపేటకు కరెంటు తీసుకరావడంతో పేద విద్యార్థులకు మారుమూల గ్రామాల వారికి ఉన్నత విద్య అందించాలని డిగ్రీ కళాశాలను మంజూరు చేయించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా పని చేసిన సాదాసీదా జీవితాన్ని గడిపారని అలాగే తనకు వచ్చే వేతనాన్ని డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఇచ్చారని తెలిపారు. గురువారెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని అయన అశయాలను ముందుకు తీసుకెళ్లాన్నారు. దేశ, రాష్ట్ర సంపద ప్రజలకు అందాలని ప్రజాస్వామ్యం కొనసాగాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు, వైస్ చైర్మన్ కనకరాజు, సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సీపీఐ నాయకులు లక్ష్మణ్, శంకర్, మల్లేశం, జేరిపోతుల జనార్ధన్, సంపత్, ప్రసన్నకుమార్,సుధాకర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్



వార్డుల్లో నడుస్తూ సిసి రోడ్ల పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, కౌన్సిలర్ రాంచందర్ తదితరులు

**నర్సాపూర్ జూన్ 13. ప్రభాతవార్త :** సిసి రోడ్లు, డ్రైనేజీ పనుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ అన్నారు. గురువారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 8 వ వార్డులో వార్డు కౌన్సిలర్ పంబళ్ళ రాంచందర్ తో కలిసి వార్డులో పర్యటించి సిసి రోడ్ల నిర్మాణాల పనులను ఆయన పరిశీలించారు. అంతేగాక ఈ వార్డుల్లో నెలకొన్న మురికికాలువలు, వీధిదీపాలు, మంచినీటి సరఫరా నిర్వహణ, డ్రైనేజీ , కరెంటు సమస్యలతో పాటు వార్డు సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూసిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు లోపించకుండా సిసి రోడ్లను డ్రైనేజీ పనులు చేయాలని ఆయన కాంట్రాక్టర్ కు సూచించారు. వర్షాకాలం సమీపిచినందున ప్రజలందరు వార్డులో పరిసరాలను ఎప్పుడికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.అ దేవిదంగా ఈ వార్డులో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదేవిదంగా ఈ వార్డులోని చిన్నచిన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆయన మున్సిఫల్ సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ ,కౌన్సిలర్ పంబళ్ళ రాంచందర్ తో పాటు మున్సిఫల్ ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్,, శానిటెరి ఇన్స్‌పెక్టర్ సల్ల మురళీ, వార్డు అధికారి ఉదయ్, జవాన్,ఎల్లం, నర్సింగ్, కాంట్రాక్టర్ యాదగిరి , అధికారులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బుంగ పడ్డ చెరువు తూమును పరిశీలించిన అధికారులు



బుంగ పడ్డ చెరువు తూమును పరిశీలిస్తున్న అధికారులు

**కొల్చారం, జూన్13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంగాయపేట గ్రామ శివారులోని పెద్ద చెరువు తూము వద్ద బుంగలు పడటంతో గ్రామానికి చెందిన రైతుల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో గురువారం ఇరిగేషన్ అధికారి నాగరత్నం పరిశీలించారు. ప్రతిపాదనలు తయారుచేసి నిధుల విడుదల అనంతరం పనలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగాయిపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఆగంగౌడ్, వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, గ్రామానికి చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ క్లాస్‌రూమ్‌ను ప్రారంభించిన ఎంపిపి

**వెల్దుర్తి, జూన్13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని యశ్వంతరావుపేట, మానెపల్లి గ్రామాల్లోని పాఠశాలలను గురువారం ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. మానెపల్లి గ్రామంలోని పాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూమ్‌లను ప్రారంభించారు. యశ్వంతరావుపేట గ్రామంలోని పాఠశాల లో మధ్యాహ్న భోజనం అమలును, వంటశాలను పరిశీలించారు. ఎం. జలాల్‌పూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అలాగే ఎం. జలాల్‌పూర్, మానెపల్లి గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగం గా జరుగుతున్న పనులను పరిశీలించారు. అలాగే ఇటీవల మానెపల్లి గ్రామంలో మృతి చెందిన చాకలి బాగమ్మ కుటుంబాన్ని పరామర్శించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహే ష్‌రెడ్డి, ఎంఈవో యాదగిరి, ఇంచార్జి ఎంపీడీవో విఘ్నేష్వర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సింగిరెడ్డి లక్ష్మారెడ్డి

## ఇళ్లు నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వాలి

**సైఫాబాద్, జూన్ 13 ప్రభాతవార్త:** కాప్రా మున్సిపాలిటి పరిధిలోని ఈసిఐఎల్ సమీపంలో తాము చట్ట ప్రకారం కొనుగోలు చేసిన స్థలాల్లో గృహాలు నిర్మించుకునేందుకు జిహెచ్ఎంసి అనుమతి ఇవ్వాలని, అలాగే రీసేల్ చేసుకునేందుకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం అవకాశం కల్పించాలని శ్రీ సాయి కృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డి కార్యాలయం, ప్రజా వాణిలో, మేడ్చల్ మలా ్కజిగిరి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని అసోసియేషన్ నాయకులు తెలిపారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు సింగిరెడ్డి లక్ష్మారెడ్డి, సభ్యులు పి.ఎస్.మూర్తి, ఎన్.దుర్గాప్రసాద్, రాజేష్, ఎస్.శ్రీధర్‌రెడ్డి, రాము మాట్లాడుతూ సర్వే నెంబరు 177లోగల 13 ఎకరాల, 20 గుంటల భూమిని పట్టాదారుల నుంచి 15 సంవత్సరాల క్రితం ఖరీదు చేయడం జరిగిందన్నారు. ఇందులో 220 ప్లాట్లు ఉన్నాయని, సగం మంది గృహాలు నిర్మించుకోవడం జరిగిందన్నారు. కాగా మిగిలిన వారు గృహాలు నిర్మించుకునేందుకు జిహెచ్ఎంసి అనుమతి కోరడం జరిగిందని, అలాగే రీసేల్ చేసుకునేందుకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అనుమతి కోరామని,కాని అధికారులు నిరాకరించారని వారు ఆరోపించారు. పాత పట్టాదారులలో ఒకరిద్దరు గృహాలు నిర్మించుకోకుండా, రీసేల్‌కు అవకాశం లేకుండా అడ్డుపడుతున్నారని, వారు భూకబ్జాదారులని అధికారులను, ప్లాట్ యజమానులు బెదిరిస్తున్నారని, వారిపైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో సిఎం జోక్యం చేసుకుని సమస్యను పరిష్కారించి తమకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి



మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ

**సైఫాబాద్, జూన్ 13 ప్రభాతవార్త:** రాష్ట్రంలో 55 లక్షలకుపైగా జనాభా కలిగిన కురుమ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు రాష్ట్ర మంత్రి వర్గంలో తక్షణమే ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ కురుమ రాజకీయ జెఏసి ఏఐసిసి, టి-పిసిసిని డిమాండ్ చేసింది. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జెఏసి ప్రతినిధి జక్కుల వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర బిసి ఫ్రంట్ ఛైర్మన్ గోరిగె మల్లేష్‌యాదవ్, జెఏసి నాయకులు గోరేగే మల్లేష్‌కురుమ తదితరులు మాట్లాడుతూ అంతర్జాతీయంగా జీసెస్ క్రిస్తు, మహ్మద్ ప్రవక్తలకు మూలాలు ఈ కురుమ సామాజిక వర్గంతో ముడిపడి ఉందని, 1940లో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో మొదటిసారిగా కొల్లూరి మల్లప్ప ప్రారంభించి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగిన ఇతను, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ కులస్తుడని, అలాగె తన ప్రాణాలను అర్పించిన బెల్లి లలిత కూడా కురుమ కులస్తులేనని చెప్పారు. కురుమ కులస్తుల త్యాగాలను గుర్తించి అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని వారు కోరారు. అలాగే కురుమ కులస్తులకు ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని, నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని, గతంలో గోరెలకు కురుమ కులస్తులు డబ్బులు చెల్లించడం జరిగిందని, తక్షణమే గోరెలను పంపిణి చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రారంభమైన పుష్కర బ్రహ్మోత్సవాలు



ధ్వజారోహణంలో పాల్గొన్న భక్తులు

**యూసుఫ్‌గూడ, జూన్ 13, ప్రభాతవార్త :** శ్రీవివేకానందనగర్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో శ్రీభూనీల సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వారి పుష్కర(12వ) బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గురువారం ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయమే సుప్రభాత సేవ, సేవాకాలం, నిత్యారాధన, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ట శాంతిపాఠం, వేదవిన్నపాలు, ధ్వజారోహణ ధ్వజకుంభామూర్తి, కుంభారాధన, పూర్ణాహుతి,ధ్వజారోహణం, బలిహరణం, నివేదన, మంగళశాసనం(సంతానార్ధులకై విశేష గరుడ ప్రసాద వితరణ) తదితర పూజలను నిర్వహించారు. ఈనెల 17వ తేదీ సోమవారం వరకు నిత్యం స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉంటాయని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లను పూర్తిచేయడం జరిగిందని ఆలయ చైర్మన్ పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పులిగోళ్ల అంజమ్మ, గుత్తి కొండ రామకృష్ణ, కొక్కిరాళ్ళ ప్రకాష్‌రావు, రామారావు, విత్తనాల కేశవ రావు, కళవల ఏడుకొండలు, చిలకల కృష్ణారెడ్డి, బొంతు హరికృష్ణ, ఇ. వెంకటరామారావు, వెంకన్న, వరలక్ష్మీ, కృష్ణవేణి, టి.లక్ష్మీ, పాల్గొన్నారు.

## మాతాజీనగర్‌లో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

**బేగంపేట జూన్ 13, ప్రభాతవార్త :** బేగంపేట మాతాజీనగర్ లోని హుస్సేన్ సాగర్ ఎఫ్ టీ ఎల్ స్థలంలో అక్రమ నిర్మాణాలను గురువారం ఉదయం అధికారులు కూల్చివేసారు.మాతాజీనగర్ బస్తీని ఆనుకుని సర్వే నెంబరు 194 బై 8 బై 1 లో 10ఎకరాల 20 గుంటల స్థలం ఉంది.ఇది ప్రభుత్వ స్థలంగా అధికారులు పేర్కొన్నారు.ఎఫ్ టీ ఎల్ పరిధిలో ఉన్న ఇక్కడ అక్రమ నిర్మాణాలు, ఓ ప్రార్ధనా మందిరాన్ని నిర్మించి మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారంటూ బీజేపీ సీనియర్ నాయకులు నెమలి ఆనంద్ (నందు) తో పాటు మాతాజీ నగర్ బస్తీ సంఘం అధ్యక్షులు నరేష్ బీజేపీ డివిజన్ అధ్యక్షుడు గోవింద్, ప్రధాన కార్యదర్శి మైసూర్ మధు, తారకం పేట శ్రావణ్‌కుమార్,తో పాటు బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లి మేడ్చల్ జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులతో పాటు హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి,నార్త్‌జోన్ అడిషనల్ డిసిపి పి.అశోక్, సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ రవి కిరణ్,బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేసారు.మంగళవారం ప్రజావాణీలో సైతం ఇదే విషయంపై వారు ఫిర్యాదు చేసిన విషయం తెల్సిందే.బుధవారం బీజేపీనేత నెమలి ఆనంద్ తో పాటు బస్తీ వాసులు మరో సారి మేడ్చల్ జిల్లా కలెక్టర్,డిప్యూటీ కలెక్టర్లకు ఫిర్యాదు చేసారు.స్పందించిన మేడ్చల్ కలెక్టర్ గౌతమ్‌పాత్రూ,డిప్యూటీ కలెక్టర్ చంద్రావతిలు వెంటనే బాలానగర్ తహశీల్దార్ శ్రీనివాస్‌కు ఎఫ్ టీ ఎల్ లో ఉన్న అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలంటూ ఆదేశాలు జారీ చేయడంతో గురువారం బాలానగర్ తహశీల్దార్ శ్రీనివాస్,ఆర్ ఐ లు శ్రీదేవి,గాయత్రి,నార్త్‌జోన్ డీసీపీ రోహిణి ప్రియదర్శిని,బేగంపేట ఏ సీ పీ గోపాల కృష్ణ మూర్తి పర్యవేక్షణలో పెద్ద సంఖ్యలో పోలీసు బందోబస్త్ నడుమ జేసీబీల సహాయంతో జీహెచ్ఎంసీ, రెవెన్యూ సిబ్బంది అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసారు.సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ రవి కిరణ్,డిప్యూటీ కమీషనర్ సమ్మయ్య,తదితరులు కూల్చివేతలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా బీ జే పీ నాయకులు నెమలి ఆనంద్(నందు) మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని అధికారులు పరిరక్షించాలని,ప్రభుత్వ స్థలంగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు.స్థల ఆక్రమణలకు పాల్పడుతూ మత విద్వేషాలు రెచ్చగొడుతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# జాతీయ క్రీడా కోడ్‌ను ప్రభుత్వం అమల్లోకి తేవాలి



మాట్లాడుతున్న పవన్‌కుమార్

**సైఫాబాద్, జూన్ 13 ప్రభాతవార్త:** ప్రభుత్వం తక్షణమే జాతీయ క్రీడాకోడ్‌ను అమలులోకి తీసుకు రావాలని తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్‌కుమార్, కోశాధికారి కనపర్తి రమేష్, లక్ష్మణ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏ టోర్నమెంట్ జరిగినా సంబంధిత క్రీడల్లో గుర్తింపు కలిగిన రాష్ట్ర,జిల్లా క్రీడా సంఘాల అనుమతితోనే జరగాలని గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో వారు కోరారు. డబ్బులు దండుకోవడానికి తీరుకోక టోర్నమెంట్ పెడుతూ క్రీడాకారుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని, అంతర్ రాష్ట్రీయ క్రీడా పోటీలపేరుతో కొంతమంది లక్షల్లో డబ్బులు దండుకుంటున్నారని, దీంతో అవగాహన లేని తల్లిదండ్రులు అప్పులుచేసి మరి పనికిరాని ఆటలు ఆడించి ఆ తరువాత బాధ పడుతున్నారని వారు విచారం వ్యక్తంచేశారు. క్రీడారంగాన్ని కుల,మత, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలోకి తెచ్చేలా ప్రభుత్వం క్రీడా ప్రణాళికను ఏర్పాటు చేయాలని, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(ఎస్‌టిఏజి)ను నిద్రావస్థ నుంచి లేపి క్రీడా రంగాన్ని అభివృద్ధి పరచడానికి ప్రతి విభాగం ఉరకలు పెట్టేలా చర్యలు చేపట్టాలని, క్రీడా రంగాన్ని గాడి తప్పించే వారిపై ఎస్ఏటిజి చర్యలు తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్(టిఓఎ)ని ప్రక్షాళన చేసి సరైన రథసారధులతో క్రీడా సంఘాలు ఏర్పడేలా చూడాలని, క్రీడా సంఘాలన్నింటికి సముచిత స్థానం కల్పించేలా ప్రభుత్వం చూడాలన్నారు. అన్ని పరిపాలనా విభాగాల్లో ఉన్నట్లుగా క్రీడా సంఘాల కోసం నెలకొకసారిగాని, మూడు నెలలకొకసారి గ్రీవెన్స్ డే ఫర్ స్పోర్ట్స్ అసోసియేషన్‌ను అటు టిఓఎలో ఇటు ఎస్ఎటిజిలో ఏర్పాటు చేయాలని, దీంతో ఎప్పటి సమస్యలు అప్పుడు తీర్చుకోవడానికి వీలు ఉంటుందని దొంగ అసోసియేషన్ బాధలు తగ్గుతాయని, క్రమశిక్షణ కలిగిన సమాజం క్రీడారంగం ద్వారానే సాధ్యమవుతుందని వారు స్పష్టం చేశారు. సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు విజయ్‌కుమార్, తిరుమల్‌రెడ్డి, సి.పుల్లయ్య, సంజయ్ కుమార్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**చిక్కడపల్లి, జూన్ 13 ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా గుర్తుంచుకుని మొక్కలు నాటాలని రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్య శాఖ జాయింట్ డైరెక్టర్ పాలడుగు సరోజినీదేవి అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా నవభారత నిర్మాణ సంఘం, ఐపివైజి, హెచ్‌డబ్ల్యు పిఎల్(కొరియా) సంయుక్త ఆధ్వర్యంలో బహుభాష కవి సమ్మేళనం జరిగింది. అఖిలభారత పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు తుమ్మ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన 'పర్యావరణం పౌరుల హక్కు' అంశంపై కవిసమ్మేళనంలో కవులు తమ తమ కలాలెత్తి చాటారు. పాలడుగు సరోజినీదేవి మాట్లాడుతూ కాలుష్య నివారణకు నాంది పలకాలన్నారు. తుమ్మ సత్యనారాయణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత అని, మంచి పర్యావరణాన్ని పౌరులకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాల్సిన అవసరం ఉందన్నారు. నవభారత నిర్మాణ సమితి అధ్యక్షుడు సూరేపల్లి రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మంచి వాతావరణాన్ని సృష్టించుకోవాల్సిన అవసరం ఉందని, వాతావరణ కాలుష్యాన్ని నివారించి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. నదులు, సముద్రాలు కాలుష్యానికి గురవుతూ పెను ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, మంచి పర్యావరణం లేని పక్షంలో మనం ఎంత సంపాదించినా ఎన్ని ఆస్తులు సమీకరించుకున్నా దక్కేది శూణ్యమన్నారు. మానవ వినాశనానికి మానవులే కారణమవుతున్నారని అన్నారు. కవిసమ్మేళనంలో సుధా ఠాకూర్, విజయలక్ష్మి వద్దేపల్లి, సత్యవీణ మొండ్రేటి, పోచం లక్ష్మినరసయ్య, డాక్టర్ కుడికాల జనార్ధన్, తుమ్మ జనార్ధన్, వైరాగ్యం ప్రభాకర్‌తో పాటు హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్, కన్నడ బహు భాషలలో 50కిపైగా కవులు పాల్గొని తమ అమూల్యమైన కవతలను వినిపించారు. ఈ సందర్భంగా కవులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.



కవులను సత్కరిస్తున్న అఖిలభారత పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు తుమ్మ సత్యనారాయణ



క్రీడాకారులతో కమిషనర్ అవినాష్ మహంతి, నటి రెజీనా కసాండ్రా

### గచ్చిబౌలి నవోదయలో పారా స్పోర్ట్స్

## ప్రతిభ గుర్తింపు, శిక్షణా శిబిరం ప్రారంభం

**గచ్చిబౌలి, జూన్ 13 ప్రభాతవార్త :** శారీరకంగా వికలాంగులైన విద్యార్థుల్లోని ప్రతిభ వెలికితీయడమే లక్ష్యంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్, నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో గచ్చిబౌలి జెఎన్‌వి రంగారెడ్డి క్యాంపస్‌లో పారా స్పోర్ట్స్ ప్రతిభ గుర్తింపు, శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. ఈనెల 18వ తేదీ వరకు కొనసాగనున్న ఈ శిబిరాన్ని సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి గురువారం ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఉన్న జవహర్ నవోదయ విద్యాలయాలకు చెందిన 400 మంది విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొంటున్నారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారాస్పోర్ట్స్‌లో పాల్గొంటున్న క్రీడాకారుల విజయాలు మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఇక్కడి వచ్చిన విద్యార్థులు శారీరకంగా వికలాంగులైనా ప్రతి ఒక్కరిలో చాలా ప్రతిభ దాగి ఉందన్నారు. సినీనటి, ఆదిత్య ఫౌండేషన్ ట్రస్టీ రెజీనా కసాండ్రా మాట్లాడుతూ పారాస్పోర్ట్స్‌లో విద్యార్థులు పతకాలు సాధించి దేశం గర్వపడేలా చేయాలన్నారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్ నుంచి శిక్షణ పొందిన జ్యోతి, ఆర్షద్‌లు రికార్డులు బద్దలు కొట్టారని, పారిస్‌లో జరిగే పారా ఒలంపిక్స్‌కు ఎంపికైన మొదటి భారతీయులు వీరని అన్నారు. అడ్డంకులను అధిగమించి కొత్త బెంచ్‌మార్క్‌లను క్రియేట్ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ సమితి హైదరాబాద్ రీజియన్ డిప్యూటీ డైరెక్టర్ గోపాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టౌన్‌ప్లానింగ్ అధికారుల తీరుపై బిజెపి కార్పొరేటర్లు ఆగ్రహం

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:**

జిహెచ్ఎంసి టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారుల తీరుపై బిజెపి కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రేటర్ వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా లేఔట్లకు అనుమతులు ఇస్తున్నారని గురువారం సిసిపికి ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా బిజెపి కార్పొరేటర్లు లచ్చిరెడ్డి, నర్సింహ్మారెడ్డి, వంగ మధుసూధన్‌రెడ్డి, రంగాగుప్తా ఇతర కార్పొరేటర్లు మాట్లాడుతూ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలో 65ఎకరాల భారీ లేఅవుట్‌లో నిబంధనలు అతిక్రమించనట్లు ఆరోపించారు. జోనల్‌పరిధిలో ఉన్న సిటీప్లానర్లు అక్రమ లేఅవుట్లు వేస్తున్న సంస్థలతో లాలూచీ పడటం వల్ల స్థానికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కార్పొరేటర్లుగా తాము ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని తక్షణం చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని వెల్లడించారు.

## శంకర్ యాదవ్‌కు నివాళులర్పించిన ఇంద్రకరణ్ రెడ్డి

**కంటోన్మెంట్, జూన్ 13 ప్రభాతవార్త:** సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ సోదరుడు, మోండామార్కెట్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి గురువారం మారేడ్‌పల్లిలోని నివాసానికి చేరుకొని శంకర్‌యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విజయ డెయిరీ మాజీ చైర్మన్ భూమారెడ్డి , కాంగ్రెస్ నాయకులు నవీన్‌యాదవ్, బిఆర్ఎస్ నేత సైకిలాబ్‌యాదవ్ పాల్గొన్నారు.

### టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఘనంగా ధ్వజారోహణం

**సైఫాబాద్, జూన్ 13 ప్రభాతవార్త:** లిబర్టి వద్దగల టిటిడి బాలాజీ భవన్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం 19వ వార్షిక బ్రహోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం వందలాది మంది భక్తుల గోవింద నామస్మరణంతో శేష వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి ఊరేగింపు పురవీధుల్లో అత్యంత వైభవంగా కన్నుల పండువగా సాగింది. గోవింద నామస్మరణంతో పురవీధులు మారుమ్రోగాయి. భక్తులు ఇంటి ముందుకు వచ్చిన శ్రీవారిని దర్శించుకున్నారు. కొబ్బరికాయలు కొట్టారు. పూలు, పండ్లు సమర్పించుకున్నారు. రాత్రి 8 గంటలకు శ్రీ హనుమంత వాహనంపై శ్రీవారి ఊరేగింపు పురవీధుల్లో ఘనంగా జరిగింది. ఉదయం నుంచి రాత్రి వరకు దేవాలయంకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీవారికి పూజలు నిర్వహించుకున్నారు. ఈ ఊరేగింపులో టిటిడి ఎఇవో రమేష్‌బాబు, లోకల్ అడ్వయిజరి కమిటి మాజీ ఉపాధ్యక్షుడు త్రినాథ్‌బాబు, ఉద్యోగులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. అనంతరం దేవాలయంలో భక్తులకు తీర్ధ ప్రసాద వితరణతోపాటు మధ్యాహ్నం, రాత్రి అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ వార్షిక బ్రహోత్సవాలు ఈ నెల ఈ నెల 17వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని దేవాలయం ఎదుట నిలువెత్తున శ్రీవేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. శ్రీవారి ఫోటోఎదుట భక్తులు పెద్ద ఎత్తున ఫోటోలు దిగి సంతృప్తి పొందారు. 14వ తేదీ ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనంపై శ్రీవారి ఊరేగింపు, 10 గంటలకు స్నపన తిరుమంజనం, రాత్రి 8 గంటలకు చంద్రప్రభ వాహనంపై శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి ఊరేగింపు పుర వీధుల్లో కొనసాగుతుంది.

## నూతన ఆవిష్కరణలకు ఇంజనీరింగ్ విద్యార్థుల శ్రీకారం

**హైదరాబాద్,జూన్ 13,ప్రభాతవార్త:** ఇంజనీరింగ్ విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టారు. వివిధకళాశాలల్లో చదివిన వీరంతా ఏకమైన ఎధ్ధ్వజ పేరుతో ఓసంస్థను స్థాపించి వారి ఆవిష్కరణలకు బస్సును ఎంపిక చేసుకున్నారు. దానికి ఫ్యూచరస్టిక్ ల్యాబ్ ఆన్‌వీల్ (ఫ్లో) అని పేరు పెట్టారు. సోలర్ పవర్‌ద్వారా ఆవిష్కరణలకు జీవం పోస్తున్నారు. ఈమొబైల్ లాబరేటరీ ద్వారా కట్టింగ్ ఎడ్జ్ టెక్నాలజీ, రోబోటిక్స్, ఏఆర్, విఆర్, డ్రోన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మెకానికల్ లెర్నింగ్, 3డీ ప్రింటింగ్ ,హోలోగ్రామ్ వంటి ఆవిష్కరణలు బస్సులోనే రూపకల్పన చేస్తున్నారు. ఈనేపథ్యంలో ఈ నెల 10న సిఎం రేవంత్‌రెడ్డి రవీంద్రభారతిలో బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఈవో మధులాష్‌బాబు, సిటివో పవన్‌కుమార్, మౌనిక మాట్లాడుతూ ఐదోతరగతి పిల్లలకు ఆవిష్కరణలను పరిచయం చేసి వారిచేత తయారు చేయిస్తామన్నారు. నెలరోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలు తిరిగి ఇంజనీరింగ్ ఆవిష్కరణలపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

### బేగంపేట టిటిఐ ఎసిపి శంకరరాజు

**బేగంపేట జూన్ 13,ప్రభాతవార్త :** వాహనదారులు సురక్షితమైన వేగంతో ప్రయాణిస్తే అనుకోకుండా ప్రమాదం జరిగినా దాని తీవ్రత తగ్గుతుందని బేగంపేట టీటీఐ ఏసీపీ జి.శంకరరాజు అన్నారు. గురువారం మింట్ కాంపౌండ్‌లోని టీఎస్ పిడీసీఎల్ సిబ్బందికి రోడ్డు ప్రమాదాలు నివారణ అనే అంశంపై బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఏసీపీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిగ్నల్ జంప్‌చేయడం అనేది చాలా ప్రమాదమన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.అందుకోసం రోడ్డుపైన ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని ఆయన పిలుపు నిచ్చారు. నిర్లక్ష్యమైన డ్రైవింగ్ వారి కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగులుస్తుందని, రోడ్‌పైన డ్రైవింగ్ చేసే సమయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దన్నారు. హైదరాబాద్ నగర పోలీసు పరిధిలో 2023లో 65,413, 2022లో 42,261 సిగ్నల్ జంపింగ్ కేసులు నమోదయ్యాయన్నారు. ప్రతి ఒక్కరూ జంక్షన్లకు చేరుకునే సమయంలో వారి వాహనాల వేగాన్ని నియంత్రించాలన్నారు. యూటర్న్ చేసే సమయంలో వ్యతిరేక దిశలో వచ్చే వాహనాలను గమనించుకున్న తర్వాత ట్రాఫిక్ లేదని నిర్ధారించుకున్న తర్వాతనే తమ వాహనాలను మలుపు తిప్పాలన్నారు.రెడ్ లైట్లతో సహా ట్రాఫిక్ సిగ్నల్స్ కోసం అప్రమత్తంగా ఉండాలన్నారు.కొంత మంది నగర వాసులు ట్రాఫిక్ నిబంధనలను యదేశ్చగా ఉల్లంఘిస్తూ వారు ప్రమాదాల బారిన పడటమే కాకుండా ఇతరులను కూడా ప్రమాదాలకు గురిచేస్తున్నారని,అలాంటి వారి కోసం జంక్షన్ల వద్ద తమ సిబ్బందితో పర్యవేక్షిస్తున్నామన్నారు. వాహనాలు నిర్లక్ష్యంగా నడప వద్దని నిండు ప్రాణాలను తీసుకోవద్దని ఏసీపీ శంకరరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో 400 మంది సిబ్బంది పాల్గొన్నారు. టీఎస్‌పీడీసీఎల్ జాయింట్ సెక్రటరీ సిహెచ్ ప్రభాకర్, జీఎం బీఆర్ నాయక్,అడిషినల్ ఎస్పీ సీవిడీ పి.నారాయణ, హీరో మోటార్స్ శ్రావణ్‌కుమార్,సాధిక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శంకరరాజు



మాట్లాడుతున్న సాయిబాబా

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును పునరుద్ధరించాలి

**ముషీరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:**

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును పునరుద్ధరించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం లోయర్‌ట్యాంక్ బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఏపీలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును గత ప్రభుత్వం వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీగా మార్చిందని, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును మార్చి తెలుగువారి ఆత్మగౌరవాన్ని అవమానించారని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబునాయుడు గత ప్రభుత్వ పాలనలో జరిగిన అనేక దౌర్భాగ్యపనులను సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, యాదగిరిరావు, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో వ్యభిచార ముఠా.. ముగ్గురి అరెస్ట్

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో వ్యభిచార ముఠా గుట్టురట్టయింది. ఇతర ప్రాంతాల నుంచి నగరానికి ఆడవాళ్లను తీసుకువచ్చి వ్యభిచారం చేయిస్తున్న ముగ్గురు నిందితులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం అర్ధరాత్రి అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే, ఎస్ఆర్‌నగర్, జూబ్లీ హిల్స్ ప్రాంతాలలో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగారు. ఈ క్రమంలో ఓ లగ్జరీ హోటల్‌లో తనిఖీలు నిర్వహించి వ్యభిచార ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వారినుంచి ఆరుగురు మహిళలను విడిపించి రెస్క్యూ హోమ్‌కు తరలించారు. అరెస్టయిన నిందితులను కె.విజయ్‌శేఖర్‌రెడ్డి, అర్కోకిట్ ముఖర్జీ, సూర్యకుమారిలుగా గుర్తించారు. వీరితోఉన్న మరో ఇద్దరు నిందితులు తప్పించుకున్నట్లు తెలుస్తోంది. నిందితుడు విజయ్‌శేఖర్‌రెడ్డి, ముఖర్జీతో కలిసి ఆంధ్ర, తెలంగాణ, వెస్ట్ బెంగాల్, త్రిపుర నుంచి ఆడపిల్లలను తీసుకొచ్చి ఎస్ఆర్‌నగర్, జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఆశ్రయం కల్పించారు. విటుల కోరిక మేరకు ఆ యువతులను హోటళ్లకు, ప్రైవేట్ ఫామ్‌హౌసులకు తరలిస్తున్నట్లు పోలీసులు కనుగొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుల నుంచి రూ. 89,500 నగదు, రెండు కార్లు, ఐఫోన్లు, ఆండ్రాయిడ్ ఫోన్లు, ఆధార్ కార్డులు, బ్యాంక్ పాస్‌బుక్కులు, డెబిట్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు.

## మద్యం మత్తులో విద్యుత్ స్థంభం ఎక్కి యువకుడి హల్‌చల్

**సైదాబాద్, జూన్ 13 ప్రభాతవార్త:** మద్యం మత్తులో ఓ వ్యక్తి హైటెన్షన్ విద్యుత్ స్థంభం ఎక్కి హల్‌చల్ చేసిన సంఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణికాలనీలో నివాసముంటున్న మోహన్‌బాబు(25) బుధవారం సాయంత్రం మద్యంన మత్తులో శంకేశ్వర్‌బజార్ చౌరస్తాలోని హై టెన్షన్ విద్యుత్ స్థంబాన్ని ఎక్కి హంగామా చేశాడు. మోహన్ విద్యుత్ స్థంభం ఎక్కడం గమనించిన స్థానికులు పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో వారు వెంటనే అక్కడకు చేరు కున్నారు. అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. మోహన్‌బాబును అధికారులు, స్థానికులు కిందకు దిగమని ఎంతగా చెప్పినప్పటికీ పట్టించు కోకుండా స్థంభం మీదే కూర్చుని సిగరెట్ వెలిగిస్తూ అందరిని భయాందోళనలకు గురిచేశాడు. దాదాపు గంటన్నరపాటు పోలీసులకు చుక్కలు చూపించాడు. ఎంతకూ కిందకు దిగకపోవడంతో చివరకు పోలీ సులే స్థంభం ఎక్కి నచ్చచెప్పి కిందకు దించారు. అనం తరం అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

**రెండేళ్లలో ఐదవసారి..**

సింగరేణి కాలనీలో నివాసముంటూ కూలి పని చేసుకుని జీవించే మోహన్‌బాబు గడిచిన రెండేళ్లలో అయిదుసార్లు హైటెన్షన్ విద్యుత్ స్థంబాలు ఎక్కుతూ పోలీసులకు ముచ్చెమటలు పట్టిస్తున్నాడు. అతనికి కోపం వచ్చినా, భార్యతో గొడవ పడినా తాగిన మత్తులో ప్రమాదకరంగా హై టెన్షన్ విద్యుత్ స్థంబాలు ఎక్కడం పరిపాటిగా మారింది.

## సైబర్ నేరాల్లో దోచిన డబ్బు రికవరీ

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:**

సైబర్ నేరాలలో దోపిడీకి గురైన డబ్బుకు అడ్డు కట్ట వేస్తున్నారు నగర సైబర్‌క్రైమ్ పోలీసులు. తాజాగా సైబర్ నేరస్థుల ఖాతాకు పోకుండా రూ. 50 లక్షలకు పైగా డబ్బును రికవరీ చేశారు. ఇటీ వలే జరిగిన ఘటనలో నగరానికి చెందిన విశ్రాంత ఉద్యోగి(74) నుంచి రూ.50లక్షలు పైగా డబ్బు దోచేశారు సైబర్ కేటుగాళ్ళు. ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసుల పేరుతో అపరిచిత వ్యక్తులు బాధితుడికి నకిలీ ఫోన్ కాల్ చేశారు. అతని పేరుతో వచ్చిన ఫెడెక్స్ కొరియర్‌లో 140 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్ ఉందని, ఒక ల్యాప్‌టాప్, ఐదు పాస్‌పోర్టులు, బ్యాంకు ఖాతా తదితర వస్తువులు ఉన్నాయనీ, ఈ మేరకు కేసు నమోదయిందని, అరెస్టు చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. అతడి బ్యాంకులో గల డబ్బును తమ ఖాతాకు పంపమని, కేసులో నిరప రాధిగా నిరూపణైతే తిరిగి పంపేస్తామని నమ్మబలి కారు. దాంతో నేరస్థులు చెప్పిన ఖాతాకు రూ. 50,22,000 నగదును పంపించిన అనంతరం మోసపోయినట్లు గ్రహించాడు బాధితుడు. ఆలస్యం చేయకుండా సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బాధితుడి డబ్బు మోసగాళ్ళ ఖాతాకు పోకుండా ఫ్రీజ్ చేసి రికవరి చేయగలిగారు. ఆ డబ్బు మొత్తాన్నీ చెక్కు రూపంలో సైబర్ క్రైమ్ ఏసీపీ చాంద్ బాషా, ఇన్స్‌పెక్టర్ ప్రమోద్‌లతో కలిసి డీసీపీ కవిత, బాధితుడికి అందజేశారు. అయితే ఇటీవలె నాచారంలో జరిగిన సైబర్ క్రైమ్‌లో దాదాపు రూ.1కోటి రూపాయలకు పైగా బాధితుడి డబ్బుని సైబర్ క్రైమ్ పోలీసులు రికవరీ చేసిన విషయం తెలిసిందే

**24 గంటల గోల్డెన్ అవర్‌లో:**

సైబర్ మోసాల్లో డబ్బు పోగొట్టుకున్న బాధితులకు అప్రమత్తం అత్యవసరమని పోలీసు శాఖవారు చెబుతున్నారు. గోల్డెన్ అవర్ దాటిపోకుండా తక్ష ణమే సైబర్ పోలీసులకు సమాచారం అందించాలని సూచిస్తున్నారు. ఆన్‌లైన్ దోపిడీ జరిగిన వెంటనే బాధితులు ఏమాత్రం జాప్యం చేయకుండా సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందించాలని తెలి పారు. గోల్డెన్ అవర్ అనేది సైబర్ నేరం జరిగి నప్పటి నుంచి డబ్బును బాధితులు తిరిగి పొందే అవకాశంఉన్న మొదటి 24 గంటలను సూచిస్తుం దని పేర్కొన్నారు. ఆ సమయంలో చేసిన ఫిర్యా దులు సైబర్ క్రైమ్ కేసులకు సంబంధించిన ఎఫ్ఐ ఆర్‌ల నుంచి వేరుగా ఉంటాయని, స్టాప్ పేమెంట్ మెకానిజం లాంటి వివిధ చర్యలను ఉపయోగించి బాధితుల డబ్బును సైబర్ నేరస్థుల ఖాతాకు పోకుండా ఫ్రీజ్‌చేస్తామని తెలిపారు. సైబర్ దోపిడీకి గురైన బాధితులు తక్షణమే 1 9 3 0 కి కాల్ చేసి సమాచారం అందించాలని, అనంతరం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేసి, కంప్లైంట్‌కాపీ తమ వద్ద భద్రపరుచుకోవాలని తెలిపారు. ఈ పద్ధతిలో చాలా మంది బాధితులు పోగొట్టుకున్న తమ డబ్బును అతికొద్ది రోజుల్లోనే తిరిగి పొందారన్నారు.

## సెల్‌ఫోన్ల రికవరీ-బాధితులకు అందజేత

**చిక్కడపల్లి, జూన్ 13 ప్రభాతవార్త:** చిక్కడపల్లి పోలీసుస్టేషన్‌లో సెల్‌ఫోన్ చోరీకి గురైన బాధితులలో ఎంతో మందికి రికవరీ చేసి వారికి తిరిగి అందించడం జరిగిందని స్థానిక ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య అన్నారు. గురువారం చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్ చోరికి గురైందని బాధితులు శ్రీకాంత్, రమేశ్‌రామ్‌లు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ఆచూకి కనుగొని రెండు సెల్‌ఫోన్‌లను రికవరీ చేసి బాధితులకు అందించగా వారు సంతోషం వ్యక్తం చేయడంతో చిక్కడపల్లి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.



బాధితులకు సెల్‌ఫోన్‌లను అందిస్తున్న చిక్కడపల్లి సిఐ ఏరుకొండ సీతయ్య




సమావేశంలో మాట్లాడుతున్న రంజిత్‌రెడ్డి

## పాఠ్య పుస్తకాలు,యూనిఫామ్‌లు అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**చేర్యాల,జూన్13,ప్రభాతవార్త** ప్రయివేటు పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌లు అమ్ముతున్న వారిపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్‌రెడ్డి కోరారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రంజిత్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పట్టణంలో ఉన్న కొన్ని ప్రయివేటు పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు,యూనిఫామ్‌లతో పాటు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆ పాఠశాలపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో తాడూరి భరత్‌కుమార్,తుమ్మ నరేష్,అనిల్, వస్సంత్ తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధులపై ఎంపిడిఓ అవగాహన



సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఓ సురేష్

**న్యాల్‌కల్, జూన్ 13, ప్రభాతవార్త:** వర్షాకాలం ఆరంభం అయినందున అంటు వ్యాధులు సోకే ప్రమాదాలు ఉంటాయని, అందుకు ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపిడిఓ సురేష్ సూచించారు. గురువారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఐకెపి మహిళలు, ఆశ వర్కర్లు, ఎఎన్‌ఎంలు, పంచాయితీ కార్యదర్శులతో ఎంపిడిఓ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ఎంపిడిఓ సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంటుందని, అందుకు తగు చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఇందిరా క్రాంతి ఏపిఎం కుమార్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**అల్లాదుర్గం, జూన్ 13, ప్రభాతవార్త:** గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన అల్లాదుర్గం ఐబి చౌరస్తా సమీపంలో 161వ జాతీయ రహదారిపై బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... మండల పరిధిలోని చిల్వర్ గ్రామానికి చెందిన తమ్మల ప్రభాకర్ (60) బుధవారం రాత్రికి ఐబీ చౌరస్తా నుంచి స్వగ్రామమైన చిల్వర్‌కు వెళుతున్న క్రమంలో జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ప్రభాకర్ తిరిగిరాని లోకాలకు చేరిపోయాడన్నారు.

## తెలుగు పాఠ్య పుస్తకాలు వెనక్కి



మండల విద్యావనరుల కేంద్రంలో వెనక్కి వచ్చిన తెలుగు పాఠ్యపుస్తకాలు

**చిన్నశంకరంపేట,జూన్ 13,ప్రభాతవార్త:** ఇటీవలే ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను పంపిణి చేశారు. ఒకటి నుంచి పదోతరగతి విద్యార్థులకు ఈ పాఠ్యపుస్తకాలను పంపిణి చేశారు. వీటిలో పాఠ్యంశంలో ముందు పేజిలో ఉండే ముందుమాట మార్చకుండా ముద్రించి, పాఠశాలలకు అందించారు. గత ప్రభుత్వ నాయకులు, వారి హోదాలు ఉండటంతో ఉన్నత అధికారుల ఆదేశానుసారం పాఠ్యపుస్తకాలను వెనక్కి తెప్పించినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 1100 తెలుగు పుస్తకాలు వెనక్కి వచ్చినట్లు, ఇంకా కొన్ని రావాల్సి ఉన్నట్లు వారు తెలిపారు.

## వాచ్-ఉమెన్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**చిన్నశంకరంపేట,జూన్ 13,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట పట్టణ కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో రాత్రి పూట విధులు నిర్వహించడానికి వాచ్-ఉమెన్ పోస్టు ఒకటి ఖాళిగా ఉందని, ఆ పాఠశాల ప్రిన్సిపల్ గీతా గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన మహిళలు దరఖాస్తులను జూన్ 16వ తేది సాయంత్రం 4 గంటల వరకు పాఠశాల కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

## పేరు లేని బోర్డులు ఎందుకు ?






మదూర్ చెరువు కట్టపై ఉన్న బోర్డు, మదూర్-చెన్నాయిపల్లి రహదారిపై రంగుపోయి ఉన్న బోర్డు

**చిన్నశంకరంపేట,జూన్ 13,ప్రభాతవార్త:** గత ప్రభుత్వం ప్రతి గ్రామానికి పంచాయతీ పరిధి ప్రారంభం, పరిధి ముగింపు బోర్డులను ఏర్పాటు చేసింది. లక్షల్లో ఖర్చుచేసి రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ అధికారులతో బోర్డులను ఏర్పాటు చేయించారు. నాణ్యత లోపించిన ఇనుప బోర్డులపై గ్రామం పేర్లు, రెడియం స్టిక్కర్లతో వ్రాయించారు. ప్రస్తుతం వాటిపై పేర్లు కనుమరుగై పోయాయి. అవి వాతంటత అవే పోయాయా, ఆకతాయిలు వాటిని చెరిపివేశారా, లేక నాణ్యత లోపమా అనేది తెలియదు. కాని ప్రస్తుతం వాటిపై పేర్లు తొలగిపోయాయి. మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల పరిధి ప్రారంభంలో ఉన్న బోర్డుల పరిస్థితి ఇలానే ఉంది. అలాగే మదూర్-చెన్నాయిపల్లి రహదారి చెరువు కట్టపై ఆనుకొని చెరువును, రహదారిని ఏ నిధుల నుండి ఎన్ని లక్షలు ఖర్చు చేసి నిర్మించామో ప్రజలకు తెలిసేలా అధికారులు బోర్డులను ఏర్పాటు చేసి ఉంచుతారు. నేడు బోర్డు రంగు పోయి, జంగు వచ్చి, పేర్లు కనబడకుండా పోయాయి. తీయడానికి వస్తే దుండగులు ఎప్పుడో తస్కరించి అమ్ముకునే వారు. ప్రజల సొమ్ము ఖర్చు చేసి ఏర్పాటు చేసి బోర్డుల పరిస్థితి అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.



మాట్లాడుతున్న కేడం లింగమూర్తి

## పేద ప్రజలకు అండగా నిలుస్తున్న బాలక్క

**హుస్నాబాద్,జూన్13,ప్రభాతవార్త** పేద ప్రజలకు బాలక్క అండగా నిలుస్తోందని బాల వికాస వాటర్ ప్లాంట్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు కేడం లింగమూర్తి అన్నారు.గురువారం మండలంలోని మాలపల్లి గ్రామంలో బాల వికాస స్వచ్చంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ బాలక్క బాల వికాస స్వచ్చంద సేవా సంస్థ ద్వార ఇప్పటికే 600ల వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి ప్రజలకు మంచి నీటిని తక్కువ ధరలకే అందిస్తున్నారని గుర్తు చేశారు.ఈ సంస్థ ద్వార ప్రజలకు మంచినీరు అందలనే ఉద్దేశంతో 75శాతం వరకు సబ్సిడీతో ప్లాంట్‌ల నిర్మాణం చేపడుతున్నట్లు సూచించారు.మిగతా 25శాతంలో ప్రతీ ఇంటి నుండి కొంత మొత్తాన్ని వసూలు చేసుకుని నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు.రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో గ్రామంలో బోరు వేసేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజరు మధుసూధన్‌రెడ్డి,ఫీల్డ్ ఆఫీసర్ బాబు,సంస్థ ప్రతినిధులు వెన్న రాజు,భిక్యనాయక్‌తో నాటు మాజీ సర్పంచ్‌లు బత్తుల రాజయ్య,బత్తుల మల్లయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా ముళ్ల పొదలు.. ఇబ్బందుల్లో ప్రయాణికులు



రోడ్డుకు అడ్డంగా వేపుగా పెరిగిన చెట్లు పొదలు

**బెజ్జంకి, జూన్ 13, ప్రభాతవార్త :** రోడ్డుకు ఇరువైపుల ఉన్న ముళ్ల చెట్ల కొమ్మల వేపుగా పెరిగి రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులకు ఇబ్బందిగా మారాయి. మండల పరిధిలోని తోటపల్లి నుంచి వీరాపూర్ గ్రామానికి వెళ్లే రహదారికి ఇరువైపుల ఉన్న ముళ్ల చెట్లు మూలమలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనం కనిపించనంత వేపుగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలను గమనించక ప్రమాదాలు సంభవించే ప్రమాదముందని ప్రయాణీకులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. వడ్లూరు, బేగంపేట, లక్ష్మీపూర్, గూడెం గ్రామస్తులకు కరీంనగర్ ఇతర పట్టణాలకు వెళ్లేముందుకు ఇదే మార్గం అణువుగా ఉండడంతో రాత్రి పగలు తేడా లేకుండా ఎంతో మంది ప్రయాణీకులు ఈ మార్గాన్ని ఆశ్రయిస్తూ రవాణా సాగిస్తున్నారు. ఇప్పటికైనా ఏదైనా ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి ముళ్ల పొదలను తొలగించి ప్రయాణీకుల ప్రాణాలను కాపాడాలని పలువురు ప్రయాణీకులు కోరుతున్నారు.

## నిరుపేదలకు వరం కళ్యాణలక్ష్మి : వైస్ ఎంపిపి



చెక్కును అందిస్తున్న వైస్ ఎంపిపి దేవసాని నిర్మళనరసింహారెడ్డి

**హుస్నాబాద్,జూన్13,ప్రభాతవార్త** నిరుపేద ఆడబిడ్డలకు వరం కళ్యాణ లక్ష్మీ పథకం అని హుస్నాబాద్ వైస్ ఎంపిపి దేవసాని నిర్మళనరసింహారెడ్డి అన్నారు.గురువారం మండలంలోని పొట్లపల్లి గ్రామంలో లబ్దిదారులకు ఆర్ఐ రాజయ్యతో కలసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంక చందు, నాయకులు శ్రీనివాస్,మార్క అనిల్‌గౌడ్,చంద్రమౌళి, దామోదర్‌రెడ్డి,సంపత్,లక్ష్మీనారాయణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకో .. తాజామాజీ సర్పంచ్

**అక్కన్నపేట,జూన్13,ప్రభాతవార్త** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఒక బ్లాక్ మెయిలర్ అని అక్కన్నపేట తాజామాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కౌశిక్‌రెడ్డి రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఎలాంటి ఆధారాలు లేకుండా ఇష్ట వచ్చినట్లు ఆరోపనలు చేస్తే సహించేది లేదన్నారు.దమ్ముంటే మంత్రి తప్పు చేసినట్లు ఆధారాలు ఉంటే చూపించాలని లేకుండా ఆరోపనలు చేస్తే ప్రత్యక్షదాడులకు దిగడానికి సైతం వెనకాడబోయేది లేనదాన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కౌశిక్ ఎన్ని అక్రమాలు చేశారు అనేది ప్రజలందరికీ తెలుసన్నారు.ఫ్లైయాష్ రాష్ట్రానికి సంబంధం ఉండదని,అది వేస్ట్ మెటీరియల్ గా దానిని బయటకు అమ్ముతారని,ఈ విషయంలో మంత్రి పొన్నంకు సంబంధం ఏంటని ప్రశ్నించారు.ఈ విషయంపై ఎమ్మెల్యేకు అవగాహన లేకపోవడం సిగ్గుచేటన్నారు.కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో నడుస్తున్న బూడిద తరలింపులో వేబిల్స్ ఉండవని లారీల వోవర్ లోడ్‌ల గురించి కేంద్రాన్ని ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు.కౌశిక్ ఇప్పటికైనా ఒల్లు దగ్గర పెట్టుకోవడంతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు.

## రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో ఆమ్ఆద్మీ ఒంటరిగా పోటీ



సమావేశంలో మాట్లాడుతున్న ఆమ్ఆద్మీపార్టీ నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటి జూన్ 13,ప్రభాతవార్త:** రాబోయో స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలలో ఒంటరిగా పోటిచేస్తామని ఆమ్ఆద్మీపార్టీ జహీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ సల్మాన్‌రాజ్ అన్నారు.గురువారం సంగారెడ్డిలో నిర్వహించిన పార్టీముఖ్య కార్యకర్తల సమావేశంకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్టీని పటిష్ట పరచడానికి జిల్లా, మండల,బూత్‌స్థాయి కమీటిలుఏర్పాటు చేయనున్న ట్లు ఆయన తెలిపారు. ఈనెల 22న హత్నూరలో జిల్లాస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈసమావేశానికి రాష్ట్రస్థాయి నాయకులు హాజరవుతారని తెలిపారు.సమావేశ:లో పార్టీజిల్లా అధ్యక్షులు మిట్టపల్లి రాజేశ్వర్,పార్టీ సంగారెడ్డి నాయకులు సుమన్,నిజామొద్దిన్,జర్రు బాబెల్,పద్మజ, శ్రీనివాస్,వనజదేవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిర్గాపూర్‌లో తైబజార్ వేలం

**సిర్గాపూర్, జూన్ 13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోపి పంచాయితీ కార్యాలయం ఆవరణలో ఈ నెల 14న తైబజార్‌ను వేలం వేయనున్నట్లు పంచాయితీ కార్యదర్శి నవీన్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10.30 గంటలకు తైబజార్‌కు నిర్వహించే బహిరంగ వేలంలో పాల్గొనే వారు ముందస్తుగా 5వేల రూపాయలను డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.




బాధితుడికి సెల్‌ఫోన్‌ను అప్పగిస్తున్న ఏసిపి సతీష్

## సీఈఐఆర్ టెక్నాలజీతో బాధితులకు ఫోన్ అప్పగించిన ఏసిపి

**చేర్యాల (మద్దూరు),జూన్13,ప్రభాతవార్త** సీఈఐఆర్ టెక్నాలజీతో బాధితులకు హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ సెల్‌ఫోన్‌లను అందించారు.మద్దూరు మండల కేంద్రానికి చెందిన వీరేశం,దూల్మిట్ట మండలం కేంద్రానికి చెందిన తుషాలపురం పవన్ అనే వ్యక్తిలు ఇద్దరు ఈ ఏడాది జనవరిలో తమ సెల్‌ఫోన్‌లను ఫోగొట్టుకోగా సీఈఐఆర్ టెక్నాలజీతో దొరికిన వ్యక్తుల నుండి స్వాధీనపర్చుకుని బాధితులకు గురువారం మద్దూరు పోలీస్ స్టేషన్‌లో ఏసిపి చేతుల మీదుగా అందించారు.చేర్యాల సిఐ శ్రీను.మద్దూరు ఎస్సై షెక్ యూనస్ అహ్మద్ అలీ ఉన్నారు.

## దేవాలయాల భూములు కాపాడాలని కొమ్మూరికి వినతి



కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న రెండు గ్రామాల నాయకులు

**చేర్యాల,జూన్13,ప్రభాతవార్త** నాగపురి,శభాష్‌గూడెం గ్రామాల దేవాలయాల భూములను కాపాడాలని రెండు గ్రామాల నాయకులు జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి వినతి పత్రం అందించారు.గురువారం హైదరాబాద్‌లోని కొమ్మూరి నివాసంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి,కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రతాప్‌రెడ్డికి వినతి పత్రం అందించారు.కొంత మంది ప్రజాప్రతినిధులు దేవాలయాల భూములను కబ్జాచేశారని వారి నుండి స్వాధీనం చేసుకుని దేవాలయాలకు చెందేవిధంగా చూడాలని కోరారు.కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజపేట జాను,గూడపు మహేష్,సిద్దులు,దాసరి శ్రీశైలం, శ్రీరాముల కనకయ్య,గంజి కనకయ్య,బాదాసు యాదగిరి,యూరబో యిన శ్రీశైలం,యామి రాజు,ఏదుగుల కనకయ్య,ఉపేందర్ ఉన్నారు.

## మైనార్టీ పాఠశాలలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగ అవకాశాలు

**నర్సాపూర్ జూన్ 13. ప్రభాతవార్త :** నర్సాపూర్ పట్టణంలోని మైనార్టీ బాయ్స్ పాఠశాలలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని నర్సాపూర్ మైనార్టీ బాయ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ సంగమేశ్వర్ ఒక ప్రకటలో తెలిపారు.ఈ మేరకు నర్సాపూర్‌మైనార్టీ బాయ్స్ పాఠశాల యందు పిజీటి ఉర్దు, పిజీటి ఇంగ్లీష్, పిజీటి సోషల్, పిజీటి పిజిక్స్, సైన్స్, టిజీటీ ఇంగ్లీష్ లలో ఖళీలున్నట్లు తెలిపారు. ఈ ఖాళీల భర్తీ కై అవుట్ సోర్సింగ్ విదానంలో ఎంపిక చేయబడుతుందని తెలిపారు. ఈమేరకు ఈ ఎంపిక సంగారెడ్డి సమీపంలోని కంది ఆర్ఎలోసి కార్యాలయంలో అర్హులైన అభ్యర్తుల నుండి ఈ నెల 15 లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల ఎంపిక డెమో మరియు ఇంటర్యూ రూపంలో కంది ఆర్ఎలోసి కార్యాలయంలోజరుగుతుందని తెలిపారు. ఈమేరకు ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చునినర్సాపూర్ మైనార్టీ బాయ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ సంగమేశ్వర్ తెలిపారు.

## విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

**నారాయణఖేడ్ టౌన్, జూన్ 13, ప్రభాతవార్త:** విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా సరఫరా చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి విద్యుత్ అధికారులను ఆదేశించారు. గురువారం నారాయణఖేడ్‌లో మండల విద్యుత్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం అయి పలు సూచనలు, సలహాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి వచ్చేలా చూస్తానన్నారు. విధి నిర్వాహణలో అలక్ష్యం వహిస్తున్న ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదు తన వద్దకు రాకుండా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు అందుకోవాలని విద్యుత్ అధికారులు, సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు.

## బంకుల్లో యథేచ్ఛగా పెట్రోల్ కల్తీ

**-పెట్రోల్‌కు బదులు నీళ్లు-అవాక్కయిన వినియోగదారులు**




అల్లాదుర్గంలోని ఇండియన్ పెట్రోల్ బంక్

**అల్లాదుర్గం, జూన్ 13, ప్రభాతవార్త:** పెట్రోల్‌కు బదులు నీళ్లు రావడంతో వినియోగదారులు, నిర్వాహకులు అవాక్కయ్యారు. మెదక్ జిల్లా మండల కేంద్రమైన అల్లాదుర్గం ఐబి చౌరస్తాలో ఇండియన్ పెట్రోల్ బంక్‌ను నిర్వహిస్తున్నారు. మంగళవారం బోడుమట్‌పల్లి నుంచి కొందరు యువకులు పెట్రోల్ కొరకు ఐబి చౌరస్తాలోని ఇండియన్ పెట్రోల్ బంక్‌కు చేరుకుని పెట్రోల్ కొట్టించుకోగా బండిలో పెట్రోల్‌కు బదులుగా నీరు రావడంతో అక్కడి వారు అయోమయానికి గురైనారు. పెట్రోల్‌కు బదులుగా నీరు రావడంతో వాహన చోదకులు బంక్ నిర్వాహకులపై ఆగ్రహం, అసహనం వ్యక్తం చేశారు. పెట్రోల్ కల్తీకి పాల్పడిని బంక్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

## జనసంద్రంగా బోరంచ నల్లపోచమ్మ దేవాలయం అమ్మవారిని దర్శించుకున్న భక్తజనులు

**మనూర్, జూన్ 13, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలో కొలువుండి భక్తుల కొంగు బంగారంగా నిత్యం భక్తులతో పూజలందుకుంటున్న బోరంచ నల్లపోచమ్మ 7వారాల జాతర ఉత్సవాలు భక్తి శ్రద్దలతో ఘనంగా కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా 4వ వారమైన గురువారం జాతరకు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణలోని ఆయా ప్రాంతాల నుంచి భక్తులు తమ కుటుంబ సభ్యులతో చేరుకుని ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ ఈఓ ఆలయ సిబ్బందితో కలిసి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులు అమ్మవారికి బోనాలను పోతురాజుల విన్యాసాల నడుమ సమర్పించి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి, సిద్దు స్వామి, నాగయ్యస్వామి, రమేష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శేఖర్, భక్తులు పాల్గొన్నారు.





నీటి ఎద్దడితో పంపు సెట్ దగ్గర నీళ్లు పట్టుకుంటున్న దృశ్యం

## సూరంపల్లిలో తీవ్ర మంచి నీటి ఎద్దడి

**అధికారుల నిర్లక్ష్యంతో ప్రజల అవస్థలు**

**టేక్మాల్, జూన్ 13 ప్రభాతవార్త:** ప్రత్యేక అధికారుల నిర్లక్ష్యం కారణంగా గ్రామంలో నీటి ఎద్దడి విలయ తాండవం చేస్తున్న వైనం ఇది. టేక్మాల్ మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో గత వారం రోజులుగా మిషన్ భగీరథ నీటీ సరాఫరా నిలిచి పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. మిషన్ భగీరథ అధికార నిర్లక్ష్యంపై మండల సభలో సభ్యులు ప్రస్తవించిన నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నరని గ్రామస్తులు మండిపడుతున్నారుమిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం ప్రత్యేకాధికారుల అలసత్వంతో నీటి ఎద్దడి విలయతాండవం చేస్తుడంతో ప్రజలు సమీపంలో వ్యవసాయ క్షేత్రాల బోర్లను సైతం ఆశ్రయిస్తు నానా తిప్పలు పడుతున్నారు. గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టక పోవడంతో మురికి కాల్వలు నిండి పోయి రోడ్ల పై నుండి మురికి నీరంత ప్రవహిస్తుందని గ్రామస్తులు చెప్పా రు. గ్రామ ప్రత్యేక అధికారులు మాత్రం గ్రామం వైపు తొంగి చూడడం లేదని, ఈ విషయం సంబంధీత మండల అధికారులకు సమస్యలు వివరిం చిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా సంబం ధీత అధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న నీటి, పారిశుద్ధ సమస్యల ను పరిష్కరించాలని కొరుతున్నారు.



నిండి పోయిన మురికి కాల్వ

## విత్తనాలపై రైతులకు సలహాలు సూచనలు: ఏడీఏ



వ్యవసాయ పొలంలో విత్తనాలపై రైతులకు సలహాలు కల్పిస్తున్న ఏడీఏ నూతన్‌కుమార్

**నారాయణఖేడ్, జూన్ 13 ప్రభాతవార్త:** రైతులు తమ పొలంలో వేస్తున్న పత్తి, తదితర పంట విత్తనాలపై నారాయణఖేడ్ ఏడీఏ కె.నూతన్‌కుమార్ రైతులకు సూచనలు సలహాలు అందజేశారు. గురువారం నారాయణఖేడ్ మండల పరిధిలోని చాప్టా(కె) గ్రామంలో రైతులు సాగు చేస్తున్నన ఆయా రకాల విత్తనాలపై వారికి సలహాలు సూచనలపై అవగాహన కల్పించారు. రైతులు తమ తమ భూములను వర్షాకాలం వచ్చే సరికి రెండు మూడు సార్లు దుక్కిచేసి సిద్దం చేసుకోవాలని అన్నారు. రైతులు తమ పంట పొలాల్లో రసాయన ఎరువుల కంటే పశువుల (ఎరువు) వాడటం పంటల దిగుబడి అధికంగా వస్తుందన్నారు. ముఖ్యంగా పత్తి విత్తనాలు అన్ని రకాల కంపెనీలు బిటీ టూ విత్తనాలు మన భూములకు అనుకూలమా లేదా అనే వాటిపై రైతులు గమనించాలని అన్నారు. విత్తనాలు వేసే ముందు రైతులు భూమికి సరిపడా వర్షం కురిసిందా లేదా చూసుకుని విత్తనాలు విత్తుకోవాలని అన్నారు. విత్తిన 48గంటల్లో కలుపు నివారణ మందు అనగా పెండిమితలిన్ మందును ఒక ఎకరానికి 750 మి.లి. మందును పిచికారి చేయాలి. ఇలా చేయడం వల్ల ఒక నెల రోజుల పాటు కలుపు రాకుండా నివారణ చేసుకోవచ్చన్నారు. అన్ని రకాల కంపెనీలు డీఏపీలో నత్రజని 18 శాతం భాస్వరం 46శాతం మాత్రమే ఉంటుంది. అన్ని రకాల కంపెనీలు డీఏపీ మన భూములకు పని చేస్తుందని రైతులు గమనించాలని వారన్నారు. ఏమైన సందేహాలు సూచనలు అవసరమైతే అందుబాటులో గల వ్యవసాయ శాఖ అధికారులకు సంప్రదించి తెలుసు కోవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శంకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తొలకరిలో మెరిసే....ఆరుద్ర పురుగులు

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 13, ప్రభాతవార్త ః** ఆరుద్ర పురుగులు....వానకాలంలో తొలకరిజల్లు కురియగానే నేలపై కనులవిందు చేస్తాయి. ఎరుపు రంగులో చిన్నవిగా కనిపించే ఈ పురుగులు బీడువారిన నేలల్లో వర్షం కురవగానే మట్టిలో నుంచి వస్తాయి. ఆరుద్ర కార్తెలో తొలకరి చినుకులు కురవగానే నేలపై ఎర్రగా కనిపిస్తాయి. వర్షాకా లంలో ప్రత్యేకంగా కనిపించే ఈ ఆరుద్ర పురు గుల గురించి తెలుసు కుందాం......వానలు కురియగానే కనిపించే ఈ పురుగును చూడగానే రైతన్న ఎంతగానో పులకరిస్తాడు. తొలకరి చిరుజల్లుతో ఎన్నో అందాలను పరిచయం చేసి ప్రకృతిలో భాగమైనవి ఈ ఆరుద్ర పురుగులు. ప్రకృతిలో ఎన్నో రకాల పురుగులు కనిపించినప్పటికీ... ఇవి ఎంతో ప్రత్యేకం. ఎరుపు రంగులో కనిపించే ఈ పురుగులు వేలి గోరంత పరిమాణంలో ఉంటాయి. కొన్ని ప్రాంతాల్లో వీటిని కుంకుమ పురుగులు అని కూడా అంటారు.



### ఆరుద్ర పురుగు వచ్చిందంటే...ఏడాదంతా వర్షాలే....!!

వర్షాకాలం ఆరంభంలో, ఆరుద్ర కార్తె ప్రారంభంలో కనిపించే ఈ ఎర్రని పురుగు ఎంతో ప్రత్యేకమైనది. ఈ పురుగు కనిపించిందంటే చాలు ఏడాదంతా భారీ వర్షాలు కురుస్తాయని నమ్ముతారు రైతులు. కాలువలు, కుంటలు నీటితో నిండి, పంటలు సమృద్ధిగా పండుతాయని విశ్వసిస్తారు. అందుకే ఈ వర్షం తొలకరిలో ఆరుద్ర పురుగులు కనిపించగానే రైతులు ఎంతో సంతోషంగా ఉంటారు.

## ఎంఎని సన్మానించిన అఖిల భారత మహిళా మండలి

**నారాయణఖేడ్ టౌన్, జూన్ 13, ప్రభాతవార్త:** జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేశ్ కుమార్ శెట్కార్‌ను గురువారం అఖిల భారత మహిళా మండలి బాధ్యులు ఘనంగా సన్మానించారు. హైద్రాబాద్‌లోని శ్రీశైల బ్రమరాంబ మల్లికార్జున ఫంక్షన్ హాల్‌లో అఖిల భారత మహిళా మండలి ఆధ్వర్యంలో ఎంపిగా ఎన్నికైన సురేశ్ కుమార్‌శెట్కార్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆది జగద్గురువు పంచచార్య యాగ మహోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కాశీ జగదురువు, ఉజ్జయిని జగద్గురువు, శ్రీశైలం జగద్గురువు, బీమ్కద పీఠాధిపతి సోమాయప్ప తదితరులు పాల్గొని సురేశ్‌కుమార్ శెట్కార్‌ను అభినందించి ఆశీర్వచాలను చేశారు.



# జిహెచ్‌ఎంసి ఉద్యోగుల్లో బదిలీల టెన్షన్ ..!

- పలు విభాగాల్లో ఏళ్ల తరబడి తిష్ట
- పెరిగిపోతున్న అవినీతి..కదిలించలేని పరిస్థితి
- బదిలీ చేసినా మళ్లీ ఆ స్థానాలకే వచ్చి విధులు
- మూడేళ్లు దాటినవారిపై ఉన్నతాధికారుల ఫోకస్
- మరికొద్ది రోజుల్లోనే మార్పులు జరిగే అవకాశం




**హైదరాబాద్, జూన్ 13 ప్రభాతవార్త :** జిహెచ్‌ఎంసిలో బదిలీల టెన్షన్ ఉద్యోగులకు పట్టుకుంది. ఏళ్లతరబడి తాము అనుకున్న స్థానాల్లోనే ఉంటూ ఆడిందే ఆట..పాడిందే పాటగా సాగించిన పలువురు ఉద్యోగులు తమ స్థానచలనం తప్పదని టెన్షన్ పడుతున్నారు. బిఆర్‌ఎస్ పార్టీ అధికారం లోకి వచ్చి తర్వాత ఆపార్టీ నేతల అండదండలతో వివిధ ప్రాధాన్యత శాఖల్లోకి వచ్చి ఉద్యోగం చేస్తున్న వారు తమ పరిస్థితి ఏంటోనని చర్చించుకుంటున్నారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మున్సిపల్ ఈశాఖలో మార్పులుతేవాలని నిర్ణయించారు. ఈనేపథ్యంలో మూడేళ్లకుపైగా ఒకచోట పనిచేసే ఉద్యోగులపై ఫోకస్ పెట్టారు. జోనల్ స్థాయినుంచి కిందిస్థాయి వరకు ఉద్యోగుల దాకా వివరాలు సిద్దంగా ఉంచారు. అయితే కమిషనర్ రోనాల్డ్‌రోస్ రెండు వారాల పాటు సెలవులపై వెల్లడంతో అది పెండింగ్‌లో పెట్టినట్లు తెలుస్తుంది. ప్రధానంగా అవినీతి ఆరోపణలు, డ్యూటీలు సరిగా చేయనివారు, ప్రజలు అందుబాటులో లేకుండా ప్రజల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించే ఉద్యోగులపై వేటు పడనున్నట్లు తెలుస్తుంది. ఇటీవల కొన్ని శాఖల్లో జరుగున్న అవినీతిపై విజిలెన్స్ విచారణ సైతం చేయించారు. ఆరోపణలు వస్తున్న మరి కొన్ని డిపార్ట్‌మెంట్‌లపై విజిలెన్స్ విచారణ చేయడానికి సిద్దమవుతున్నట్లు తెలుస్తుంది.

**కమిషనర్లు వస్తుంటారు పోతుంటారు..మేము లోకల్**

హైదరాబాద్ మహానగర పాలక సంస్థలో విధులు నిర్వహించే ఉద్యోగులు సంవత్సరాల తరబడి పాతుకుపోతున్నారు. వారిని ఆ స్థానాల నుంచి కదిలించడం కష్టతరంగా మారింది. కమిషనర్లు వస్తుంటారు…పోతుంటారు కానీ మమ్మల్ని ఇక్కడ నుంచి కదిలించే వారు లేరు అన్న ధీమా ఆయా అధికారుల్లో కనిపిస్తుంది. కొందరు అధికారులు అపాయింట్‌మెంట్ ఆర్డర్ తీసుకుని వచ్చి విధుల్లో చేరి ఆతర్వాత రిటైర్‌మెంట్ వరకు ఇక్కడే ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్నారంటే పరిస్థితి ఏవిధంగాఉందో అర్థమవుతుంది. దీంతో అలాంటి శాఖల్లో అవినీతి విచ చ్చల విడిగా పెరిగిపోయిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**బదిలీ అయినా .. పలుకుబడితో మళ్లీ అక్కడికే…**

ముఖ్యంగా సంస్థలో సర్కిల్ కార్యాలయం మొదలు ప్రధాన కార్యాలయం వరకు చాలా మంది ఉద్యోగులు సంవత్సరాల తరబడి పాతుకు పోయి విధులు నిర్వహిస్తున్నారు. సాధారణ బదిలీలు మొదలుకుని పదోన్నతులు వచ్చినప్పటికి బదిలీ అవ్వడం, తమ పలుకుబడి ఉపయోగించి రెండు మూడు నెలల్లో తిరిగి రావడం సాధాణం అయింది.

ఒకవేళ బదిలీ అనివార్యమైతే పక్కనే ఉన్న సర్కిల్‌కు వెళ్తున్నారు. ఉదాహరణకు ఉప్పల్ సర్కిల్ నుంచి ఎల్‌బినగర్‌గానీ, సికింద్రాబాద్‌కు వెళ్తున్నారు. కాప్రా సర్కిల్ నుంచి బదిలీ చేస్తే మల్కాజిగిరి సర్కిల్, అల్వాల్ నుంచి బదిలీ చేస్తే సికింద్రాబాద్ సర్కిల్‌కు వెళ్తూ, తిరిగి రెండు మూడు నెలలోపే పైరవీలు చేసుకుని అదే స్థానాలకు చేరుతున్నారు. అలాగే పాతబస్తీలో విధులు నిర్వహించే అధికారులల్లో చాలా మందికి బదిలీ ప్రక్రియ అంటే ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారుతుందన్న వాదన వినిపిస్తుంది. ముఖ్యంగా టౌన్‌ప్లానింగ్, పారిశుద్ధ్యంతో పాటు పలు శాఖల్లో





# నగరంలో దంచి కొట్టిన వర్షం

**పలుచోట్ల ట్రాఫిక్ జామ్**

**హైదరాబాద్, జూన్ 13 ప్రభాతవార్త :** నగరంలో వర్షం దంచి కొట్టింది. గురువారం మధ్యాహ్నాం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నాం రెండు గంటల వరకు ఎండతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఆపై వర్షం పడటంతో ప్రజలు ఉపశమనం పొందారు. ఏకదాటిగా కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు నీటమునగగా, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. డ్రైనేజీలు పొంగి ప్రవహించాయి. హయత్‌నగర్, వనస్థలిపురం, ఎల్బీనగర్, నాగోల్, చైతన్యపురి, గడ్డిఅన్నారం, దిల్‌సుఖ్ నగర్, మలక్‌పేట్, సైదాబాద్, సంతోష్‌నగర్, బిఎన్‌రెడ్డినగర్, మీర్‌పేట్, హైకోర్టు, పాతబస్తీ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురవడంతో రహదారులపైకి వరదనీరు చేరింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వనస్థలిపురంలో జాతీయ రహదారిపై భారీగా వరద నీరు చేరింది. చింతల్‌కుంట వద్ద వర్షపు నీరు చేరి చెరువును తలపించింది. పనామా–ఎల్బీనగర్ మధ్య వాహనాలు స్తంభించిపోయి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వర్షంతో రోడ్లపై వాహనదారులు అవస్థలు పడ్డారు. రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ నిలిచి పోయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జిహెచ్‌ఎంసి విపత్తు నిర్వహణ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి.

# యుపిఎస్‌సి పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**




మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** ఈ నెల 16 ఆదివారం నిర్వహించే యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ ప్రిమిలినరీ పరీక్షను సాఫీగా, ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ మేరకు గురువారం నాంపల్లి ఎగ్జిబిషన్‌గ్రౌండ్స్ లోగల సరోజిని నాయుడు వనితా మహవిద్యాలయంలోని సమావేశమందిరంలో యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షణ నిర్వహణపై సూపర్‌వైజర్లు, రూట్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యుపిఎస్సీ ప్రిలిమినరీ పరీక్షను ప్రశాంతంగా, జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. జిల్లాలో 99 పరీక్షా కేంద్రాల్లో 45,153 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. జూన్ 16న ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు పేపర్ 1, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 4.30 వరకు పేపర్ 2 పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో రెండు పేపర్లకు పరీక్షా సమయం కంటే 30 నిమిషాల ముందే సెంటర్లలోకి చేరుకోవాలన్నారు. అలాగే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తేవడానికి వీల్లేదని, అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించి సెంటర్లకు పంపడం జరుగుతుందన్నారు. అలాగే పరిశుభ్రమైన టాయిలెట్స్, తాగునీరు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి యూపిఎస్సీ పరీక్ష నిర్వాహణపై పవరపాయింట్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, యుపిఎస్సీ డిప్యూటీ సెక్రటరీ శైలేష్ గౌతమ్, అశోక్‌జోషి, ఆర్డీవోలు మహిపాల్, దశరథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలిక ఆత్మహత్య..

**పేట్ బషీరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త :** ఒక మైనర్ బాలిక ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం కందులూరు గ్రామానికి చెందిన కంభం శివ నాగరాజు దూలపల్లిలోని రామచంద్ర నిలయంలో నివాసం ఉంటూ మేస్త్రీగా పని చేస్తున్నాడు. ఇతనికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమార్తె భవ్యశ్రీ మైనర్ ఇటీవల పదవ తరగతి సొంత ఊళ్లో పూర్తి చేసి తల్లిదండ్రుల వద్దకు పది రోజుల క్రితమే వచ్చింది. గురువారం మధ్యాహ్నాం సుమారు 2గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు శ్రీభవ్య మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# కిషన్‌రెడ్డిని అభినందించిన బిజెపి నేతలు

**యూసుఫ్‌గూడ, జూన్ 13, ప్రభాతవార్త :** బొగ్గుగనుల శాఖమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కిషన్‌రెడ్డిని డిల్లీలోని వారి కార్యాలయంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపి అధికార ప్రతినిధి కొలన్ సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. జూబ్లిహిల్స్ నియోవర్గంలోని బీజేపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే లంకల దీపక్‌రెడ్డి మాజీ కార్పోరేటర్ కిలారి మనోహర్ తదితరులు కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



కిషన్‌రెడ్డికి అభినందనలు తెలుపుతున్న హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి కొలన్ సత్యనారాయణ

# విద్యారంగంపై సిఎం ప్రత్యేక శ్రద్ధ : ప్రొ. కోదండరామ్

**పంజాగుట్ట జూన్ 13 ( ప్రభాతవార్త) :** విద్య పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని టీజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. పంజగుట్ట ఎర్రమంజిల్ కాలనీలో ప్రభుత్వ పాఠశాల భవనం తరలింపు విషయమై పూర్వ విద్యార్థులు, స్థానికులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో పాఠశాల భవన సముదాయానకి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలసి స్థానికులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఎర్రమంజిల్‌లోని ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ప్రభుత్వం నిమ్స్ ఆసుపత్రి, నూతన భవనాలు నిర్మించడానికి కేటాయించిన నేపథ్యంలో పాఠశాలకు అక్కడే మరోస్థలాన్ని కేటాయియించడం జరిగింది. అయితే కేటాయించినస్థలంలో నిర్మాణం మొదలు పెట్టకపోవడంతోపాటు ప్రస్తుతం ఉన్న పాఠశాలకు రావడానికి విద్యార్థులకు దారిలేకపోవడంతో నిమ్స్ ఆసుపత్రి నుండి విద్యార్థులు రాకపోకలు సాగించాల్సి రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై స్థానిక అసోసియేషన్ నాయకులు ప్రొ కోదండరామ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ దృష్టికి తీసుకెళ్లడంతో వారు వెంటనే స్పందించి గురువారం స్కూల్ ప్రాంతాన్ని సందర్శించి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేందర్ మాట్లాడుతూ నిమ్స్ అవసరాల దృష్ట్యా ప్రభుత్వం ఈ స్థలాన్ని ఆసుపత్రికి కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రత్యామ్నాయ స్థలం ఇవ్వడంజరిగిందని అక్కడ వెంటనే పనులు ప్రారంభమయ్యే విధంగా చూస్తామన్నారు. అక్కడ నుండే ఆర్ అండ్ బి ఈఎన్‌సీ గపతిరెడ్డి, నిమ్స్ డైరెక్టర్ బీరప్పలను పిలిపించుకుని సమస్య వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. నూతన పాఠశాల భవన శంఖుస్థాపన వారం రోజుల్లో మొదలు పెట్టాలని, శంఖుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. దసరా నాటికి భవన నిర్మాణ పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అప్పటి వరకు విద్యార్థుల రాకపోకలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు అరుణ్ కుమార్, కళ్యాణ్, సుధాకర్, అంజాద్, జగన్ తదితరులు పాల్గొన్నారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ప్రొ కోదండరామ్, ఎమ్మెల్యే నాగేందర్‌లకు స్థానికులు, పూర్వ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యతగా వ్యవహరిస్తాం

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 13, ప్రభాతవార్త** ప్రజాసమస్యల పరిష్కారంలో అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ నాయకులు, అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాషఅభినవ్‌ని గురువారం కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నాలాలు డ్రైన్లు పొంగి పొర్లుతున్నాయని వాటికి సైడ్ వాల్స్ దానిపైన స్లాబ్ వేయడం నాలాల్లో పూడిక తీయడం వంటి పనులపై బండి రమేష్ కమీషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించినట్లు రమేష్ తెలిపారు. సమస్యల పరిష్కారంలో స్థానిక సంక్షేమ సంఘాలు ప్రభుత్వ అధికారులకు సహకరించాలని జోనల్ కమిషనర్ నాయకులకు సూచించారు. వీటితోపాటు నియోజక వర్గంలో కూరగాయల మార్కెట్లు ఏర్పాటు, చెత్త తరలింపు, పారిశుధ్య నిర్వహణ వంటి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అధిక నిధులు అవసరమైనపక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి తాము సమకూర్చగలమని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ, బి బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉండండి

**అల్వాల్, జూన్ 13 ప్రభాతవార్త:** వర్షా కాలంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కోరారు. గురువారం మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని కొత్తబస్తీ, జనప్రియ తదితర లోతట్టు ప్రాంతాలలోని నాలాలను కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వివిధ శాఖల అధికారులుతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. నాలాలు పూడికతీత పనులను సత్వరం చేపట్టాలని ఆదేశించారు. వేసవి కాలంలోనే పూర్తి స్థాయిలో నాలాలు పనులు చేపట్టి ఉండాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. అసంపూర్తిగా పనులు జరిగిన నేపథ్యంలో చిన్నపాటి వర్షానికే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వేశాఖ ఎడిఇ రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# స్టేషనరీ కొనుగోళ్లలో జాగ్రత్తలు తప్పనిసరి..!

- * పరిశీలించి కొంటేనే మన్నికైన వస్తువులు లభ్యం
- * తల్లిదండ్రులు, విద్యార్థులతో కిక్కిరిసిపోతున్న దుకాణాలు
- * అధిక ధరలతో దోపిడీచేస్తున్న స్టేషనరీ వ్యాపారులు




**హైదరాబాద్, జూన్ 13,ప్రభాతవార్త:** వేసవి సెలవులను ముగించుకుని విద్యార్థులు తిరిగి పాఠశాలలకు వెళ్తున్నారు. వారికి పుస్తకాలు నోట్ బుక్‌లు, బ్యాగ్‌లు, పెన్నులు, పెన్సిళ్లు కొనడంలో తల్లిదండ్రులు నిమగ్నమైపోయారు. దీంతో నగరంలోని వివిధ స్టేషనరీ షాపులు విద్యార్థులు, తల్లిదండ్రులతో కిక్కిరిసిపోతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచితంగానే ఇస్తున్నా..ప్రైవేట్ పాఠశాలల్లో కొనుక్కోవాల్సి ఉంటుంది. ఇప్పటికే అధిక ఫీజులతో బేజారవుతున్న తల్లిదండ్రులకు పుస్తకాల కొనుగోలు అదనపు భారం అవుతోంది. చాలా ప్రైవేట్ పాఠశాలలు ముందే ఆయా కంపెనీల వారితో మాట్లాడుకుని భారీ మొత్తంలో స్కూళ్లకే నోట్ బుక్స్ తెప్పించుకొని విద్యార్థులకు అధిక ధరలకు అమ్ముతున్నారు. కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలైతే సొంతంగా పుస్తకాలను ముద్రించి ధరను కూడా వారే నిర్ణయించి విద్యార్థుల నుండి అందినకాడికి దోచుకుంటున్నారు. ఈ దోపిడీ ఇలాఉంటే స్టేషనరీ నిర్వాహకులు విద్యార్థులను, తల్లిదండ్రులను నిలువునా దోచేస్తున్నారు. ఈమేరకు తూనికలు కొలతల అధికారులు నగరంలోని పలు ప్రాంతాల్లో స్టేషనరీ, గిఫ్ట్ షాపుల్లో విస్తృతదాడులు నిర్వహించారు. పుస్తకాల అమ్మకాల్లో కొందరు వ్యాపారులు భారీగా మోసం చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రత్యేకించి పుస్తకాలపై ఎమ్మార్పీ ధరలు ముద్రించకపోవడం, తయారీ దారుడి చిరునామా లేకపోవడం వంటివి అధికారులు తనిఖీల్లో బయటపడ్డాయి. వ్యాపారులు చెప్పినట్టుగా నిర్ణీత పేజీలు లేకపోవడం, పుస్తకం మందం తక్కువగా ఉండటం వంటివే కాకుండా ఎంఆర్‌పీ ముద్రించకుండా ధరలు వారే నిర్ణయించి అమ్ముతున్నారు. ఇక గిఫ్ట్ ఆర్టికల్స్, పెన్నులు, పిల్లలకు అవసరమై వస్తువులు, నోట్‌పుస్తకాలు ఇతర వస్తువులపై ఎమ్మార్పీ ధరలు లేకుండా అమ్ముతున్న విషయం బయటపడటంతో ఆయా స్టేషనరీలను హెచ్చరించి నోటీసులు ఇచ్చారు

**తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలి…**

వినియోగదారుల హక్కుల చట్టం–1986 ప్రకారం ప్రతి అమ్మకందారుడు అమ్మే వస్తువులకు సంబంధిచి ఎమ్మార్పీ, ఉత్పత్తిదారుడి చిరునామా ముద్రించాలి. అయితే స్టేషనరీ షాపుల్లో మాత్రం ఎలాంటి ఎమ్మార్పీ, చిరునామాలు లేకుండా వినియోగదారుల కళ్లుగప్పి అందినకాడికి దోచుకుంటున్నారు. ఇప్పటికే అధిక ఫీజులతో బేజారవుతున్న తల్లిదండ్రులకు పుస్తకాల కొనుగోలు అదనపు భారంగా మారింది. షాపుల్లోనూ ప్రైవేట్ పబ్లిషర్ల పుస్తకాలు ఎక్కువ ధరకే అమ్ముతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు కొన్ని జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎక్కడ తక్కువ ధరకు దొరుకుతాయో ముందుగానే కనుక్కోవాలి. హోల్‌సేల్ వ్యాపారుల వద్ద పుస్తకాలు కొనుగోలు చేస్తే తక్కువ ధరకు దొరకడంతో పాటు నాణ్యమైన పుస్తకాలు, నోట్‌బుక్‌లు దొరికే అవకాశం ఉంది. నోట్స్ కొనేటప్పుడు పేపర్ క్వాలిటీ, అట్టలు గట్టిగ ఉన్నాయా లేదా చూసుకోవాలి. అలాగే పెన్నులు, పెన్సిళ్లు సైతం తక్కువ ధరకే లభిస్తాయి. ఆమేరకు కొనుగోలు దారుడికి లాభం కలిగినట్టే.. నోట్ పుస్తకాలన్నీ ఒకేసారి కాకుండా అర్థ సవత్సరానికి సరిపడకొని మిగతావి కొన్ని నోట్స్ రాయడం పూర్తయిన తర్వాత కొనాలి. ఒకేసారి నోట్స్ బుక్ కొటే విద్యార్థి వాటిని వృథా చేసే ఆస్కారం ఉంటుంది.

అంతేకాకుండా వాటిని స్కూళ్లనో.. లేక ఇంట్లోనో పోగొట్టే అవకాశం ఉంటుంది. అలాగే బ్యాగుల కొనుగోలు విషయంలోనూ తల్లిదండ్రులు వాటి నాణ్యతను, మన్నికను తప్పక దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు సౌకర్యంగా ఉన్న బ్యాగులనే కొనాలి. వాటిలో కంపాక్స్ బాక్స్, టిఫిన్ బాక్స్ వంటివి పెట్టుకోవడానికి అనువుగా ఉన్నవాటిని ఎంపిక చేసుకోవాలి. ఇక పెన్నుల పెన్సిళ్లు కొనడంలో జాగ్రత పాటించాలి. ఒకేసారి ప్యాకెట్‌కంటే ఎక్కువ కొనొద్దు అలాకొంటే విద్యార్థులు వాటిని పోగొట్టే అవకాశం ఉంటుంది. ఇక స్కూల్‌డ్రెస్‌లు, షూస్ వంటి వాటి కొనుళ్లపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఒకసారి కొంటే సవంత్సరం అంతా వినియోగిస్తారు కాబట్టిమన్నికైన, చూసేందుకు బాగా ఉన్నవాటినే కొనాలి. రేటు విషయంలో మనంకొనుగోలు చేసే వస్తువుల ధరలు పలు దుకాణాల్లో వాకబు చేయడంద్వారా తక్కువ దొరకడంతో పాటు నాణ్యమైన వస్తువులు దొరికే అవకాశం ఉంది. ఇలా ప్రతి తల్లిదండ్రులు తగిన జాగ్రత్తతో వస్తువులను ఎంపిక చేసుకుంటే ప్రతి పైసా వృథా కాకుండా ఉంటుంది.

**తెలుగుభాషలో అత్యుత్తమ ప్రతిభకు**

# అమృతవల్లికి అంతర్జాతీయ అవార్డు

**నాంపల్లి, జూన్ 13 ప్రభాతవార్త :** ప్రతీయేట వివిధ దేశాలకు చెందిన ప్రతిభావంతులను గుర్తించి అంతర్జాతీయ పురస్కారంతో సత్కరిస్తున్న మలేషియాకు చెందిన యునైటెడ్ హెరిటేజ్ ఆర్ట్ అండ్ కల్చరల్ సంస్థ ఆ పురస్కారానికి ఈ సంవత్సరానికిగానూ ఎ.వి.ఎస్.డి.అమృతవల్లిని ఎంపిక చేసినట్లు తెలంగాణ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన మన సంస్కృతి పరీక్షా సంచాలకుడు డా. అనిల్‌కుమార్ దివేది గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ సంస్థ రాష్ట్రస్థాయిలో తెలుగు ప్రతిభా పరీక్షలో నిర్వహించిన పరీక్షల్లో వరుసగా 6సార్లు విజేతగా నిలవడంతోపాటు సీబీఎస్ఈ పదో తరగతిలో 99శాతం మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. జూన్ 17న మలేషియాలోని కౌలాలమ్‌పూర్‌లో జరుగనున్న అంతర్జాతీయ పురస్కారాల ప్రదానోత్సవంలో అక్కడి ప్రముఖ అతిథుల చేతులమీదుగా అమృతవల్లికి అంతర్జాతీయ పురస్కారం అందజేస్తారని తెలిపారు. భారతదేశం నుండి ఈమె ఎంపికపట్ల చిన్నారి తల్లిదండ్రులతోపాటు పాఠశాల డైరెక్టర్ విజయ్‌ప్రకాష్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తపరిచారు.

# కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు మర్రి అభినందనలు..

**బేగంపేట జూన్ 13,ప్రభాతవార్త :** కేంద్ర మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన జి.కిషన్‌రెడ్డి బండి సంజయ్‌కుమార్‌లు గురువారం ఢిల్లీలోని తమ తమ కార్యాలయాల్లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో బీజేపీ శ్రేణులు తరలివెళ్లి వారిరువురికి అభినందనలు తెలియజేసారు. మాజీ ఎన్‌డీఎమ్‌ఏ ఉపాధ్యక్షులు మర్రి శశిధరరెడ్డి కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లనుకల్సి శుభాకాంక్షలు తెలియజేసారు.

# వర్షం నీరు నిలవకుండా ముందస్తు జాగ్రత్తలు

**సికింద్రాబాద్ జిహెచ్‌ఎంసి జోనల్ కమిషనర్ రవికిరణ్**

**బేగంపేట జూన్ 13, ప్రభాతవార్త :** సికింద్రాబాద్ పరిధిలో వర్షపు నీరు నిల్చి ఉండే 17 పాయింట్లను గుర్తించి ఆయా ప్రాంతాలను గురువారం సందర్శించి ఆయా ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వకుండా ఉండేలా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టి నట్లు సికింద్రాబాద్ జీహెచ్‌ఎంసీ జోనల్ కమీషనర్ రవి కిరణ్ తెలియజేసారు. సికింద్రాబాద్ జోన్‌పరిధిలో వర్షపునీరు నిల్చి ఉండే ప్రాంతాల్లో వర్షం రాకముందే తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టామన్నారు. ట్రాఫిక్ పోలీసులతో కల్సి 17 ప్రాంతాలను పరిశీలించామన్నారు. వారి సిబ్బందికి అవగాహన కల్పించామన్నారు. ఎక్కడ నీరు నిలిచినా, చెట్ల కొమ్మలు రోడ్లపై ఉన్నా వాటిని వెంటనే తొలగించడం జరుగుతుందని, ఒక వేళ తమ దృష్టికి రాని సమస్యలు ఏమైనా ఉంటే ప్రజలు స్వచ్ఛందంగా అధికారుల దృష్టికి తీసుకు వస్తే వెంటనే వాటిని తొలగించి సమస్యను పరిష్కరిస్తామని ప్రజలు వర్షం కురుస్తున్న సమయంలో అప్రమత్తంగా ఉంటూ తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు ,జీహెచ్‌ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోలు రూం 040 2111111 నెంబరుకు సమాచారం ఇవ్వాలని జోనల్ కమీషనర్ రవి కిరణ్ తెలియజేసారు.

# ప్రభుత్వ ఉద్యోగికి రూ.1లక్ష టోకరా

**అశ్లీల వీడియోలు, వేధింపు సందేశాల పేరుతో మోసం**

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** అశ్లీల వీడియోలు, వేధింపు సందేశాలు పంపినందుకుగానూ కేసు నమోదు చేశామంటూ ప్రభుత్వ ఉద్యోగి నుంచి సైబర్ నేరస్థులు రూ.1లక్ష కాజేసిన ఘటన గురువారం చోటు చేసుకుంది. నగర సైబర్ సెక్యూరిటీ పోలీసుల వివరాల ప్రకారం, హైదరాబాద్‌కు చెందిన ప్రభుత్వ ఉద్యోగి(38)కి తొలుత టెలికామ్ డిపార్ట్‌మెంట్ పేరుతో ఫోన్ చేసిన సైబర్ నేరగాళ్ళు, అతడి ఫోన్ నెంబరుని బ్లాక్ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం అతడి పేరు మీద ముంబైకు చెందిన 17 మంది నుంచి అశ్లీలమైన పోర్న్ వీడియోలు, వేదింపు సందేశాలు పంపుతున్నట్లు ఫిర్యాదులందాయనీ తెలిపారు. కాగా, తాను అటువంటివేవీ పంపలేదని బాధితుడు చెప్పగా, నేరానికి ఉపయోగించిన ఫోన్ నెంబర్ బాధితుడి పేరుమీదే ఉందని, తాము చర్యలు తీసుకున్నట్లు అపరిచిన వ్యక్తులు ఫోన్లో తెలిపారు. అనంతరం బాధితుడికి ముంబై సైబర్ క్రైమ్ పేరుతో నకిలీ వాట్‌సాప్ వీడియో కాల్ వచ్చింది. అతడి పేరు మీద నమోదైన ఫిర్యాదునీ, ఎఫ్ఐఆర్ కాపీనీ వాట్‌సాప్ ద్వారా పంపించారు సైబర్ నేరగాళ్ళు. పోలీసుల హిట్‌లిస్టులో ఉన్న నేరస్థుడు నరేష్‌గోయల్ మనీ లాండరింగ్ కేసులో బాధితుడి పేరు ఉన్నట్లు గుర్తించాడు. నేరస్థుడు నరేష్‌గోయల్, బాదితుడికి కమీషన్ డబ్బు పంపినట్లుగా వాంగ్మూలం ఇచ్చాడని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఆర్‌బీఐ ఉత్తరువుల ప్రకారం అతడి బ్యాంకు ఖాతాలు నరేశ్ గోయల్ బ్యాంకు ఖాతాలతో మ్యాచ్ అయ్యాయా లేదా అనే నిర్ధారణ చేయాలని నమ్మబలికారు. అనంతరం బాధితుడి బ్యాంకు ఖాతా నుంచి డబ్బుతో పాటు, స్క్రీన్ షాట్ పంపమని ఒత్తిడి చేశారు. వారికి రూ.1లక్ష పంపిన అనంతరం జరిగినది మోసమని బాధితుడు ఆలస్యంగా గ్రహించాడు. దాంతో అతడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించగా, ఈమేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధితుడి డబ్బు రికవరీ చేసే కోణంలో చర్యలు తీసుకుంటున్నారు.

# అటవీ సెక్షన్ అధికారుల ప్రవేశ శిక్షణా స్నాతకోత్సవం



ప్రతిభను కనబరిచిన అధికారులకు బంగారు పతకాలను అందజేస్తున్న ఎస్.జె.ఆషా

**జీడిమెట్ల, జూన్ 13, ప్రభాతవార్త** తెలంగాణ అటవీ అకాడమీ, దూలపల్లిలో గురువారం 22వబ్యాచ్ శిక్షణ అటవీ సెక్షన్ అధికారుల ప్రవేశ శిక్షణా కార్యక్రమ స్నాతకోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ అటవీ అకాడమీ సంచాలకులు ఎస్.జె.ఆషా పాల్గొన్నారు. సెక్షన్ అధికారుల కోర్స్ డైరెక్టర్ ఎస్.ఎ నాగినీ భాను శిక్షణా కార్యక్రమం రిపోర్టును సమర్పించారు. సమావేశంలో శిక్షణార్థులకు ఎస్.జె.ఆషా దృవపత్రాలను, ప్రతిభనుకనబరిచిన అధికారులకు బంగారు పతకాలను, పత్రిభా పత్రాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ అటవీ డివిజన్‌కు చెందిన టి.వినోద్‌కుమార్ అత్యధికంగా 5 బంగారు పతకాలను సాధించారు. అదిలాబాద్ అటవీ డివిజన్‌కు చెందిన వి.సరిత 3 పతకాలను, జి.శ్రీనివాస్ 2 పతకాలను, ఎస్.కె.నహీదా పర్వీన్, కె.ఆరిస్టాటిల్, ఎస్.శ్రీకాంత్, పి.మమత ఒక్కొక్క బంగారు పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా శిక్షణ ముగించుకున్న అధికారులు మాట్లాడుతూ తాము తెలంగాణ అటవీ అకాడమీలో శిక్షణా కాలంలో వృత్తి సంబంధమైన జ్ఞానాన్ని, మెళకువలను నేర్చుకున్నామన్నారు. వాటిని క్షేత్రస్థాయిలో వినియోగించి వృత్తిని సమర్థవంతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఎస్.జె.ఆషా మాట్లాడుతూ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అధికారులకు అభినందనలు తెలిపారు. అటవీశాఖ ఉద్యోగాలు ప్రత్యేకమైనవని, అటవీ భూములను కాపాడాలని, అటవీ రక్షణతో పాటు ప్రజలలో పర్యావరణం పట్ల అవగాహనను పెంపొందించడానికి కృషిచేయాలని కోరారు. అనంతరం విశ్రాంత అటవీ అధికారులు ఎ.కిషన్, జి.రవీంరద్‌లు ప్రసంగించారు. కార్యక్రమంలో అటవీ అకాడమీ అదనపు సంచాలకులు ఎస్.రమేష్, సంయుక్త డైరెక్టర్ బి.ప్రవీణ్, డిప్యూటీ డైరెక్టర్లు సి.హెచ్.గంగారెడ్డి, వి.ఆంజనేయులు, వి.రామమోహన్, ఎన్.ఆర్.సంగీత, రేంజ్ అధికారులు ఎం.వంశీకృష్ణ, సుభాష్‌చంద్రయాదవ్, స్వరూపరాణి, రామ్ మోహన్, బాబాఖాదర్‌వలీ, డిప్యూటీ రేంజ్ అధికారులు ఉమారాణి, పద్మ, సెక్షన్ అధికారి ప్రవీణ్ కుమార్, ఫిజికల్ ట్రైనర్స్ అశోక్‌రెడ్డి, కొండల్ రావు, రఫీఉల్లా, అనిల్ తదితరులు పాల్గొన్నారు.